ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్

మా కలం - సామాన్యుడి బలం

CELL : 9440352036

# స్వర్ణసాగరం

WWW.SWARNASAGARAM.COM

PRGI : APTEL/26/A1104

జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ

సంపుటి : 1, సంచిక : 164

పేజీలు : 8

మంగళవారం 25 ఆగస్టు 20266

వెల : 2-00

విలేకరులు కావలెను

9440352036



## అంతర్జాతీయ మార్కెట్లకు మన వ్యవసాయ ఉత్పత్తులు

- ఫుడ్ ప్రాసెసింగ్‌తో పంటలకు విలువ జోడిద్దాం
- ఆంధ్రా పాప్‌కార్న్, అరకు కాఫీ, కోస్తా కోకో గ్లోబల్ బ్రాండ్లుగా మారాలి
- దేశీయ రకం హైబ్రిడ్ పాప్‌కార్న్ మొక్కజొన్న విత్తనాలు విడుదల
- ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్‌తో కలిసి కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు

**నూజివీడు, స్వర్ణసాగరం**

రాష్ట్రంలోని వ్యవసాయ, ఉద్యాన ఉత్పత్తులను ప్రాసెసింగ్ చేసి విలువ జోడించి అంతర్జాతీయ మార్కెట్లకు ఎగుమతి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతులకు పిలుపునిచ్చారు. ఫుడ్ ప్రాసెసింగ్‌తో ఉత్పత్తులకు అదనపు విలువ లభించడంతో పాటు రైతులకు ప్రయోజనం, సంపద సృష్టికి అవకాశం ఉంటుందని అన్నారు. ఏలూరు జిల్లా ముసునూరు వద్ద గార్మె పాప్‌కార్న్ సంస్థకు చెందిన నాన్--జీఎంఓ హైబ్రిడ్ మొక్కజొన్న విత్తనాలను ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో కలిసి సీఎం ఆవిష్కరించారు. అనంతరం - మిగతా3లో






## జంతర్ మంతర్ ప్రొటెస్ట్

- మహిళా నిరసనకారుల ఫిర్యాదులకే మొదటి ప్రాధాన్యత: సుప్రీంకోర్టు
- జంతర్ మంతర్ నిరసనలు
- మహిళల ఫిర్యాదులకే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని విచారణ కమిటీకి సీజేఐ ఆదేశం

2



## భారత వారసత్వాన్ని ఎందుకు నాశనం చేయాలనుకుంటున్నారు?

- రాహుల్‌పై సీఎం యోగి ఫైర్
- రాహుల్ గాంధీపై యోగి ఆదిత్యనాథ్ ఘాటు విమర్శలు
- మనుస్మృతిపై రాహుల్ చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించిన యూపీ సీఎం
- రాజ్యాంగబద్ధ పదవిలో ఉండి భారత సంప్రదాయాలను అవమానిస్తున్నారని ఆరోపణ



### స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ పేరుతో దుష్ప్రచారం

## ఇలాంటివి నమ్మొద్దు

- అధికారిక ప్రభుత్వ గుర్తులను సైతం దుర్వినియోగం చేస్తూ కొందరు ఉద్దేశపూర్వకంగా తప్పుదారి పట్టిస్తున్నారు
- ఆ వార్తలను ప్రజలు ఏమాత్రం నమ్మవద్దు
- ప్రకటనలో తెలిపిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనీల్‌చంద్రపునేఠా
- తప్పుడు ప్రచారం చేసేవారిపై సైబర్ చట్టాల కింద కేసులు

**అమరావతి, స్వర్ణసాగరం**

రాష్ట్రంలో జరగనున్న గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న షెడ్యూల్ పూర్తిగా నకిలీదని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనీల్‌చంద్రపునేఠా స్పష్టం చేశారు. అధికారిక ప్రభుత్వ గుర్తులను సైతం దుర్వినియోగం చేస్తూ కొందరు ఉద్దేశపూర్వకంగా తప్పుదారి పట్టిస్తున్నారని, ఆ వార్తలను ప్రజలు ఏమాత్రం నమ్మవద్దని ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో - మిగతా3లో

### మాజీ మంత్రి కారుమూరికి

## 2 వారాల జ్యుడీషియల్ రిమాండ్

- కారుమూరి నాగేశ్వరరావుకు రిమాండ్ విధించిన హైదరాబాద్ ఈడీ కోర్టు
- ఏపీ మద్యం రవాణా కుంభకోణం కేసులో నిందితుడిగా ఉన్న కారుమూరి
- కారుమూరికి 2 వారాల జ్యుడీషియల్ రిమాండ్



**అమరావతి, మహానగర్**

మద్యం అక్రమ రవాణ కేసులో నిందితుడిగా ఉన్న వైఎస్సార్సీపీ నేత, మాజీమంత్రి కారుమూరి నాగేశ్వరరావుకు హైదరాబాద్ ఈడీ కోర్టు రెండు వారాల జ్యుడీషియల్ రిమాండ్ - మిగతా3లో

### టెక్నాలజీతో ప్రభుత్వ సేవలు

## మరింత సులభతరం

- ప్రభుత్వ ఆఫీసులు చుట్టూ తిరగాల్సిన పని లేకుండా.. టెక్నాలజీతోనే సేవలు
- సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు డేటా ఇంటిగ్రేషన్ విధానం
- ఎల్‌నినో ప్రభావం.. పంటల దిగుబడిపై సమీక్ష
- డెంగీ, మలేరియా నివారణకు హాట్‌స్పాట్‌ల గుర్తింపు
- శాఖల్లో సమర్థత, సేవల నాణ్యత పెంచాలని సీఎం ఆదేశం

2

### పులివెందుల దాహార్తికి

## శాశ్వత పరిష్కారం

- రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి
- జల్ జీవన్ మిషన్ కింద తాగునీటి పనులకు వేగం
- గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన ప్రాజెక్టులకు తిరిగి ప్రాణం
- పులివెందులలో రికార్డు స్థాయిలో 96 శాతం పనులు పూర్తి
- రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పరిస్థితి పూర్తిగా మారిపోయింది
- జల్ జీవన్ మిషన్ పనుల మీద జరిగిన తొలి సమీక్షలోనే ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అధికారులకు కీలక ఆదేశాలు జారీ



**అమరావతి, స్వర్ణసాగరం**

దశాబ్దాలుగా నెలకొన్న తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. రాజకీయాలకు అతీతంగా ప్రజల దాహార్తిని తీర్చడమే లక్ష్యంగా 'జల్ జీవన్ మిషన్–అమరజీవి జలధార' ప్రాజెక్టులను పరుగులు పెట్టిస్తోంది. గత ప్రభుత్వంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన పనులను తిరిగి ప్రారంభించి రికార్డు వేగంతో పూర్తి చేస్తోంది. కడప జిల్లా పులివెందుల నియోజకవర్గంలో ఏకంగా 96 శాతం పనులు పూర్తి చేసినట్లు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వెల్లడించారు. కడప జిల్లా పులివెందుల నియోజకవర్గంతో పాటు చుట్టుపక్కల ఏడు మండలాల పరిధిలో సుమారు ఐదున్నర లక్షల మంది ప్రజలు నివసిస్తున్నారు. వీరి దాహార్తిని తీర్చే లక్ష్యంతో 'పులివెందుల మెగా వాటర్ గ్రిడ్' పథకానికి గతంలో రూపకల్పన చేశారు. కేంద్ర ప్రభుత్వం జల్ జీవన్ - మిగతా3లో

# భారత వారసత్వాన్ని ఎందుకు నాశనం చేయాలనుకుంటున్నారు?

కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పార్లమెంట్‌లో కీలక రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న రాహుల్, ప్రజాస్వామ్య వ్యవస్థతో పాటు భారత సంప్రదాయాలు, సంస్కృతి, వారసత్వాన్ని పదేపదే కించపరుస్తున్నారని ఆరోపించారు. మనుస్మృతిపై రాహుల్ ఇటీవల మహారాష్ట్రలో చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, మనువు గురించి తెలుసుకోవాలంటే ప్రాచీన భారతీయ గ్రంథాలను చదవాలని సూచించారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని రాయ్‌బరేలీలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ, ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు.



'ఇటీవల మహారాష్ట్రలో రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను గురించి చెబుతున్నా. మహిళలు మనుస్మృతి సంకెళ్ల నుంచి బయటపడాలని రాహుల్ పిలుపునిచ్చారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా రాహుల్‌కు రాజ్యాంగబద్ధమైన బాధ్యతలు ఉన్నాయి. కేవలం రాహుల్ గాంధీగా ఆయనపై దేశ ప్రజలకు పెద్దగా అంచనాలు లేవు. అయితే ప్రతిపక్ష నేత హోదాలో మాత్రం ప్రజాస్వామ్యం పట్ల బాధ్యతగా వ్యవహరించాల్సి ఉంటుంది. మీరు భారత రాజ్యాంగాన్ని పరిరక్షిస్తామని ప్రమాణం చేశారు. కానీ భారత సంప్రదాయాలు, వారసత్వాన్ని అవమానించడం మీ జన్మహక్కుగా భావిస్తున్నట్లుగా కనిపిస్తోంది. మనుస్మృతిపై వ్యాఖ్యలు చేసే ముందు ప్రాచీన భారతీయ సాహిత్యాన్ని అధ్యయనం చేయాలి. మనువు గురించి తెలుసుకోవాలంటే అథర్వవేదం, శతపథ బ్రాహ్మణం, మత్స్య పురాణం వంటి గ్రంథాలను చదవాలి. మనువు, భారతీయ సంప్రదాయాలపై పూర్తి అవగాహన లేకుండా వ్యాఖ్యలు చేయడం సరికాదు.

**ఎమర్జెన్సీపై వ్యాఖ్యలు**

రాహుల్ గాంధీ ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటాన్ని కూడా సీఎం యోగి తప్పుపట్టారు. 1975లో కాంగ్రెస్ ప్రభుత్వం విధించిన ఎమర్జెన్సీని ప్రస్తావిస్తూ, ఆ పార్టీ చరిత్రను గుర్తు చేశారు. దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయాల్సిన బాధ్యత కలిగిన ప్రతిపక్ష నేత వ్యవహరిస్తున్న తీరు అందుకు భిన్నంగా ఉందని విమర్శించారు. ఇతర రాష్ట్రాలకు వెళ్లినప్పుడు యూపీని, విదేశాలకు వెళ్తే భారత్‌ను కించపరిచేలా మాట్లాడుతున్నారని ఆరోపించారు. ఉగ్రవాదంపై రాహుల్ చేసిన వ్యాఖ్యలు పరోక్షంగా దేశ వ్యతిరేక శక్తులకు ప్రోత్సాహం ఇచ్చేలా ఉన్నాయని విమర్శించారు. అయోధ్యలో శ్రీరాముడి ఉనికినే కాంగ్రెస్ ప్రశ్నించిందని ఆరోపిస్తూ, ఆ పార్టీ వైఖరిని తప్పుపట్టారు.

**జంతర్ మంతర్ ఘటనపైనా ప్రస్తావన**

ప్రధాని నరేంద్ర మోదీపై జంతర్ మంతర్ వద్ద ఓ యువతి అభ్యంతరకర వ్యాఖ్యలు చేసినట్లు ప్రచారమైన వివాదాన్ని కూడా సీఎం యోగి ప్రస్తావించారు. అయితే ఆ యువతి, ఆమె తల్లి తమ వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని క్షమాపణలు చెప్పారని తెలిపారు. 'రాజకీయ విమర్శలకు కూడా కొన్ని హద్దులు ఉండాలి. అర్బన్ నక్సల్స్ చేతిలో దేశ యువత భవిష్యత్తును ఎందుకు నాశనం చేయాలనుకుంటున్నారు? భారత వారసత్వాన్ని ఎందుకు ధ్వంసం చేయాలనుకుంటున్నారు? దేశ భవిష్యత్తును ఎందుకు ప్రమాదంలోకి నెట్టాలనుకుంటున్నారు? ప్రతిపక్ష నేతగా రాహుల్ పార్లమెంట్‌లో నిర్మాణాత్మక పాత్ర పోషించాలని దేశం ఆశించింది. కానీ ఆ అవకాశాన్ని ఆయన వృథా చేసుకున్నారు. అమేఠీ, రాయ్?బరేలీ ప్రాంతాల ప్రజలు గాంధీ కుటుంబానికి మద్దతు ఇస్తున్నాయి. అయినప్పటికీ ఆ కుటుంబ రాజకీయాల కారణంగా ఆ ప్రాంతం గుర్తింపు సంక్షోభం ఎదుర్కొంటోంది' అని యోగి ఆరోపించారు.

ఇటీవల ఛత్రోం కీ గూంజ్ కార్యక్రమంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, సాంప్రదాయ సమాజంలో మహిళలను కేవలం కూతురు, భార్య లేదా తల్లి అనే మూడు బాక్సులకే పరిమితం చేసే ధోరణి ఉందని విమర్శించారు. ఆ పాత్రల్లో తప్పు లేనప్పటికీ, మహిళల గుర్తింపు కేవలం వాటికే పరిమితం కాకూడదని స్పష్టం చేశారు. . మహిళలు తమ గుర్తింపును తామే చాటుకోవాలని, ఎవరికీ తలవంచకుండా హక్కుల కోసం గళం విప్పాలని పిలుపునిచ్చారు. పితృస్వామ్య భావజాలాన్ని ధైర్యంగా ఎదుర్కొని తమకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకోవాలన్నారు.

# డిజిటల్ అరెస్ట్ పేరుతో రూ.63 లక్షల టోకరా

## 17 రాష్ట్రాల్లో సైబర్ వేట- 12 మంది అరెస్ట్

డిజిటల్ అరెస్ట్ పేరుతో ప్రజలను భయపెట్టి లక్షల రూపాయలు దోచుకుంటున్న అంతరాష్ట్ర సైబర్? ముఠా గుట్టును మధ్యప్రదేశ్? పోలీసులు రట్టు చేశారు. దర్యాప్తులో భాగంగా దేశవ్యాప్తంగా 17 రాష్ట్రాల్లోని 33 జిల్లాల్లో పోలీసులు ఏకకాలంలో దాడులు నిర్వహించారు. సుదీర్ఘంగా సాగిన ఆపరేషన్?లో 12 మంది సైబర్? నేరగాళ్లను అరెస్ట్ చేశారు. దేవాస్?కు చెందిన ఓ ఓ రిటైర్డ్ ఉద్యోగిని మోసం చేసి ఏకంగా రూ.63 లక్షలు దోచుకున్నారు. దీనిపై దర్యాప్తు జరిపిన పోలీసులు సైబర్ ముఠాను ఛేదించారు.



దేవాస్‌కు చెందిన రిటైర్డ్ ఉద్యోగి సురేశ్ ఇంగ్లేకు ఈ ఏడాది మార్చిలో కొందరు వ్యక్తులు ఫోన్ చేశారు. అనంతరం వీడియో కాల్స్ చేసి తాము కేంద్ర ప్రభుత్వ టెలికమ్యూనికేషన్ శాఖ, ముంబయి క్రైమ్ బ్రాంచ్, సీబీఐ అధికారులమంటూ పరిచయం చేసుకున్నారు. ఓ మనీలాండరింగ్ కేసులో తన పేరు ఉందని, అరెస్టు తప్పదని బెదిరించారు. దీంతో బాధితుడు తీవ్ర భయాందోళనకు గురయ్యాడు. కేసు నుంచి బయటపడాలంటే దర్యాప్తులో భాగంగా తన బ్యాంకు ఖాతాలు, పెట్టుబడుల వివరాలు చెప్పాలని నిందితులు ఒత్తిడి చేశారు. సుమారు ఎనిమిది రోజుల పాటు అతడిని మానసికంగా వేధిస్తూ, వివిధ బ్యాంకు ఖాతాలకు డబ్బులు బదిలీ చేయించారు. ఇలా దశలవారీగా సుమారు రూ.63 లక్షలను కొల్లగొట్టారు.

**ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు**

దీంతో తాను మోసపోయినట్లు గుర్తించిన సురేశ్ ఇంగ్లే ఏప్రిల్ 3న సైబర్ హెల్ప్‌లైన్ 1930కు ఫిర్యాదు చేశారు. ఈ కేసును తీవ్రంగా పరిగణించిన దేవాస్ పోలీసులు వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. మరుసటి రోజు నుంచే ప్రత్యేక దర్యాప్తు చేపట్టారు. నిందితుల ఫోన్ నంబర్లు, బ్యాంకు ఖాతాలు, లావాదేవీలను పోలీసులు సాంకేతికంగా విశ్లేషించారు. డబ్బులు ఏయే ఖాతాలకు బదిలీ అయ్యాయి? ఆ ఖాతాలను ఎవరు నిర్వహిస్తున్నారు? నగదు ఎక్కడికి చేరుతోంది? అనే కోణాల్లో దర్యాప్తు కొనసాగించారు. ఈ క్రమంలో మోసానికి పాల్పడిన వ్యక్తులు ఒక్క రాష్ట్రానికి పరిమితం కాలేదని తేలింది.

**127 రోజుల ఆపరేషన్- 17 రాష్ట్రాల్లో వేట**

అంతర్రాష్ట్ర సైబర్ నెట్‌వర్క్‌ను ఛేదించేందుకు దేవాస్ పోలీసులు భారీ ఆపరేషన్ చేపట్టారు. మొత్తం 127 రోజుల పాటు 70 మంది పోలీసులతో 19 ప్రత్యేక బృందాలు నిరంతరం పనిచేశాయి. సాంకేతిక ఆధారాలను అనుసరిస్తూ నిందితుల కదలికలను గుర్తించారు. ఈ ఆపరేషన్‌లో పోలీసు బృందాలు సుమారు 58,315 కిలోమీటర్లు ప్రయాణించాయి. రాజస్థాన్, గుజరాత్, మహారాష్ట్ర, కర్ణాటక, ఢిల్లీ, బిహార్‌తో పాటు మొత్తం 17 రాష్ట్రాల్లోని 33 జిల్లాల్లో దాడులు నిర్వహించారు. చివరకు 12 మంది సైబర్ నేరగాళ్లను అదుపులోకి తీసుకున్నారు.

**రూ.54.84 లక్షల నగదు స్వాధీనం**

ఈ కేసులో నిందితుల నుంచి పోలీసులు రూ.54.84 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. అరెస్టైన 12 మందిలో 11 మందిని కోర్టులో హాజరుపరిచి జైలుకు తరలించారు. బంగాల్?కు చెందిన కమల్‌కాంతిని మాత్రం పోలీసులు తమ అదుపులోకి తీసుకుని మరింత విచారిస్తున్నారు. ఈ ముఠా కార్యకలాపాల వెనుక మరికొందరు ఉన్నారా? దేశంలోని ఇతర ప్రాంతాల్లోనూ ఇలాంటి మోసాలకు పాల్పడ్డారా? అనే అంశాలపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. బ్యాంకు ఖాతాలు, మొబైల్ నంబర్లు, నగదు లావాదేవీల ఆధారంగా నెట్‌వర్క్‌లోని ఇతర వ్యక్తులను గుర్తించే ప్రయత్నం చేస్తున్నారు.

**డిజిటల్ అరెస్ట్ అంటూ బెదిరిస్తే నమ్మొద్దు**

కేసు వివరాలను దేవాస్ ఎస్పీ పునీత్ గెహ్లోత్ మీడియాకు వెల్లడించారు. డిజిటల్ అరెస్ట్ అంటూ పోలీసులు లేదా దర్యాప్తు సంస్థలు ఎవరినీ వీడియో కాల్‌లో నిర్బంధించవని ఆయన స్పష్టం చేశారు. అధికారుల పేరుతో ఫోన్ లేదా వీడియో కాల్ చేసి కేసులో ఇరికిస్తామని, అరెస్టు చేస్తామని బెదిరిస్తూ డబ్బులు అడిగితే అది సైబర్ మోసంగా భావించాలని సూచించారు. తెలియని వ్యక్తులు పోలీసు, సీబీఐ, క్రైమ్ బ్రాంచ్, టెలికమ్యూనికేషన్ శాఖ వంటి సంస్థల పేర్లు చెప్పినా వెంటనే నమ్మొద్దని పోలీసులు హెచ్చరించారు. ఎలాంటి పరిస్థితుల్లోనూ భయపడి డబ్బులు బదిలీ చేయకూడదని తెలిపారు. అనుమానం వచ్చిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని, సైబర్ మోసానికి గురైతే 1930 సైబర్ హెల్ప్‌లైన్‌ను సంప్రదించాలని సూచించారు.

# పండుగ వేళ చక్కెర ధరల మంట- కృత్రిమ కొరత సృష్టించడమే కారణమా?

చక్కెర ధరలు ఆకాశాన్నంటడంతో ఈ ఏడాది పండుగ సీజన్ చేదు అనుభవాన్ని మిగుల్చుతుందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. 2వారాల వ్యవధిలోనే కిలో చక్కెర ధర రూ.20 వరకు పెరిగింది. దేశంలోని కొన్ని ప్రాంతాల్లో కిలో చక్కెర ధర రూ.65నుంచి రూ.70కు చేరింది. ఈ పరిణామాల నేపథ్యంలో చక్కెర ధరలను కట్టడి చేసేందుకు ప్రభుత్వం పలు చర్యలు చేపట్టింది. దేశీయంగా తగినంత మేర చక్కెర నిల్వలు ఉన్నప్పటికీ, పరిశ్రమ వర్గాలే కృత్రిమ కొరత సృష్టించి, ధరల పెరుగుదలకు కారణమవుతున్నాయని ప్రభుత్వవర్గాలు అంటున్నాయి. పండుగల సీజన్ ఆరంభంలో చక్కెర ధరలు అమాంతం పెరగటంతో అటు ప్రజలు ఇటు చిన్నవ్యాపారులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. పండుగల సీజన్ మిఠాయిలు తప్పనిసరి కావటంతో చక్కెరకు డిమాండ్ పెరిగి వాటి ధరలు మరింత పెరిగే ప్రమాదం ఉందని అంటున్నారు. ధరల నియంత్రణకు ప్రభుత్వం పలుచర్యలు చేపట్టినప్పటికీ, ఇప్పటికిప్పుడు చక్కెరధరలు తగ్గే అవకాశం లేదని వ్యాపారవర్గాలు అంటున్నాయి. చక్కెర ధరలు పెరగటంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఆహార పదార్థాల ధరలు నిరంతరంగా పెరుగుతుండటం కుటుంబ బడ్జెట్‌పై తీవ్ర ప్రభావం పడుతున్నట్లు వినియోగదారులు అంటున్నారు.



**చిన్న వ్యాపారులపై పెరుగుతున్న భారం**

పండుగల సీజన్‌లోనే చక్కెర ధరలు పెరగటంపై చిన్న వ్యాపారులు ఇబ్బంది పడుతున్నారు. నిత్యావసరాల ధరలు పెరుగుతున్నా పాత ధరలకే విక్రయించడం వల్ల తాము నష్టపోతున్నామని వ్యాపారులు అంటున్నారు. ఇథనాల్ ఉత్పత్తి కోసం చక్కెరను మళ్లించడం వల్లే ధరలు పెరుగుతున్నాయనే వాదనలను ప్రభుత్వం తిరస్కరించింది. దేశీయ అవసరాలను తీర్చేందుకు తగినంత నిల్వలు ఉన్నప్పటికీ, పరిశ్రమవర్గాలే కృత్రిమ కొరత సృష్టించి ధరలు పెరుగుదలకు కారణమవుతున్నాయని ప్రభుత్వం ఆరోపించింది.

**తగ్గిన చక్కెర ఉత్పత్తి**

2025-26మార్కెటింగ్ సంవత్సరానికి చక్కెర ఉత్పత్తి 306లక్షల టన్నులకు పడిపోయిందని ప్రభుత్వం తెలిపింది. చెరుకు పంటకు చీడపీడలు, విపరీతమైన వర్షాలతో నీరు నిలిచిపోవడం వంటి కారణాల వల్ల ఉత్పత్తి, మునుపటి అంచనా 343లక్షల టన్నుల నుంచి తగ్గింది. చక్కెర మార్కెటింగ్ సంవత్సరం అక్టోబర్ నుంచి సెప్టెంబర్ వరకు ఉంటుంది. దేశీయ డిమాండ్ దాదాపు 290లక్షల టన్నులు ఉందన్నారు. ఉత్పత్తి పడిపోయినప్పటికీ దేశీయ అవసరాలకు మించి చక్కెర ఉత్పత్తి జరుగుతోందని వ్యాపార రంగ నిపుణులు పేర్కొంటున్నారు. అయితే, పండుగ డిమాండ్ కారణంగా ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని వారు చెబుతున్నారు.

**10 లక్షల టన్నుల చక్కెర దిగుమతులు**

అక్టోబర్ 31నాటికి 10 లక్షల టన్నుల చక్కెర దిగుమతులను అనుమతించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఓపెన్ మార్కెట్‌లో మరింత చక్కెర అందుబాటులో ఉండేలా సాఫ్ట్ డ్రింక్, ఐస్‌క్రీమ్ తయారీదారుల వంటి డీలర్లు, బల్క్ కన్స్యూమర్లకు స్టాక్-హోల్డింగ్ పరిమితులను కూడా కఠినతరం చేయనున్నట్లు తెలిపింది. సాధారణంగా ఏడాదిలో అత్యంత తీయగా గడిచే ఈ పండుగ సమయం ప్రస్తుతానికి వినియోగదారులకు ఒక చేదు అనుభవంతో మొదలవుతోంది. సాధారణంగా భారత్‌లో ఏటా 28 నుంచి 29 మిలియన్ టన్నుల చక్కెర వినియోగం ఉంటుంది. ప్రస్తుతానికి అక్టోబరులో కొత్త చెరకు క్రషింగ్ సీజన్ ప్రారంభమయ్యే వరకు దేశంలో సరిపడా నిల్వలు ఉన్నాయని ప్రభుత్వం భరోసా ఇచ్చింది. పండగల సీజన్‌లో ఇబ్బంది లేకుండా, సరఫరాను మరింత పెంచేందుకు రాష్ట్రాలు, చక్కెర మిల్లులు అక్టోబర్ 15 నుంచే క్రషింగ్ (చెరకు నుంచి చక్కెర, బెల్లం తయారు చేయడం) ప్రారంభించాలని కేంద్రం సూచించింది. దీని వల్ల అక్టోబరులో సాధారణంగా ఉత్పత్తి అయ్యే 3-4 లక్షల టన్నులతో పోలిస్తే 10 లక్షల టన్నులకుపైగా చక్కెర ఉత్పత్తి కావొచ్చని ప్రభుత్వం అంచనా వేస్తోంది. దీంతో పండగల సమయంలో మార్కెట్లో సరఫరా పెరిగి, ధరలపై ఒత్తిడి కూడా తగ్గే అవకాశం ఉందని భావిస్తోంది.

## జంతర్ మంతర్ ప్రొటెస్ట్



జంతర్ మంతర్ నిరసనకారులపై పోలీసులు బలప్రయోగం చేశారనే ఆరోపణలపై విచారణ జరుపుతున్న ఉన్నత స్థాయి కమిటీకి సోమవారం సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. నీట్? పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా పోరాడుతున్న సమయంలో మహిళా నిరసనకారులపై జరిగిన లైంగిక వేధింపుల ఫిర్యాదులకే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సదరు కమిటీని కోరినట్లు భారత ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. సీజేఐ సూర్యకాంత్, జస్టిస్ జోయ్ మాల్య బాగ్చీ, జస్టిస్ వి.మోహనలతో కూడిన ధర్మాసనం ముందు సీనియర్ న్యాయవాది శోభా గుప్త తన వాదనలు వినిపించారు. "నీట్? పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా పోరాడుతున్న సమయంలో కొంత మంది బాలికలు తాము లైంగిక వేధింపులకు గురయ్యామని చెబుతున్నారు. సోషల్ మీడియాలో కూడా ఇలాంటి వార్తలు వస్తున్నాయి. అందుకే ఈ విషయాన్ని సుమోటోగా విచారణకు స్వీకరించాలని నేను ధర్మాసనాన్ని కోరుతున్నాను" అని సీనియర్ న్యాయవాది శోభా గుప్తా పేర్కొన్నారు. దీనిపై స్పందించిన సుప్రీంకోర్టు, ఇప్పటికే దాఖలైన ఓ రిట్ పిటిషన్?లో ఈ విషయాలు అన్నీ ఉన్నాయని తెలిపింది. వెంటనే స్పందించిన సీనియర్ న్యాయవాది శోభా గుప్తా, మహిళలపై జరిగిన లైంగిక వేధింపులను ప్రత్యేకంగా చూడాలని కోరారు. ఇందుకోసం ఒక జిల్లా జడ్జిని లేదా ప్రత్యేక అధికారిని నియమిస్తే, బాధితులు నేరుగా ఫిర్యాదులు చేయడానికి వీలవుతుందని అన్నారు. ఆమె వాదనలు విన్న సీజేఐ, తాము ఇచ్చిన ఉత్తర్వుల్లో ఈ విషయాన్ని స్పష్టంగా రాశామని చెప్పారు. లైంగిక వేధింపుల గురించి మహిళా నిరసనకారులు ఇచ్చిన ఫిర్యాదులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని తాము ఉన్నత స్థాయి విచారణ కమిటీని ఆదేశించామన్నారు. అలాగే ఒక మధ్యంతర నివేదిక కూడా ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా, బాధితుల ఫిర్యాదులు కమిటీ వరకు చేరడంలో ఇబ్బందులు లేదా ఆటంకాలు ఏర్పడవచ్చని శోభా గుప్తా ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే ఒక ప్రత్యేక ఈ-మెయిల్? ఐడీ ఇచ్చి, ఒక అధికారిని కేటాయించి, దీనికి బాగా ప్రాచుర్యం కల్పించాలని ఆమె కోరారు. ఆమె వాదనలు విన్న చీఫ్? జస్టిస్? సూర్యకాంత్? 'మీ ఆందోళన సరైనదే'నని అన్నారు. నోడల్ అధికారిని నియమించే అధికారాన్ని కమిటీ ఛైర్మన్?కు ఇచ్చామని అన్నారు. ఆ నియామకం పూర్తి కాగానే, ఫిర్యాదులు ఎలా చేయాలో అధికారికంగా తెలియజేస్తామన్నారు. అప్పుడు బాధితులు ఎవరైనా సరే నేరుగా ఆ నోడల్ అధికారికి తమ ఫిర్యాదులు అందజేయవచ్చని స్పష్టం చేశారు. గత నెలలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నీట్ పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా కాక్రోచ్ జనతాపార్టీ (సీజేపీ) నేతృత్వంలో విద్యార్థులు నిరసనలు చేపట్టారు. అందులో భాగంగా సంసద్ ఛలో కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా నిరసనకారులకు, పోలీసులకు మధ్య ఘర్షణ జరిగింది. విద్యార్థులను చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీ ఛార్జ్ చేశారు. బాష్పవాయువు ప్రయోగించారు. ఈ ఘర్షణలో విద్యార్థులతో పాటు పలువురు పోలీసులకు కూడా గాయాలయ్యాయి. ఈ ఘటనపై విచారణ జరిపేందుకు ఆగస్టు 20న సుప్రీంకోర్టు ఐదుగురు సభ్యులతో ఒక ఉన్నత స్థాయి విచారణ కమిటీని ఏర్పాటు చేసింది. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్? ఆర్?. సుభాష్ రెడ్డిని ఈ కమిటీకి ఛైర్మన్?గా నియమించింది. ఈ కమిటీలో పంజాబ్?, హరియాణా హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్? రవిశంకర్? ఝా, ఢిల్లీ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్? శాలిందర్ కౌర్?, సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్? మాజీ డైరెక్టర్? రిషి కుమార్ శుక్లా, మేఘాలయ రిటైర్డ్? డైరెక్టర్? జనరల్ ఆఫ్ పోలీస్? డాక్టర్? ఎల్?.ఆర్?.బిష్ణోయ్?లు సభ్యులుగా ఉన్నారు.

## కెనడా దిగుమతులపై 50 శాతం సుంకాలు..



అమెరికా, కెనడా దేశాల మధ్య నెలకొన్న వాణిజ్య యుద్ధం మరింత తీవ్రరూపం దాల్చింది. కెనడా నుంచి దిగుమతి అయ్యే కార్లు, ట్రక్కులు, వాహన విడిభాగాలు, ఉక్కుపై ఏకంగా 50 శాతం మేర సుంకాలను విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. ఈ కొత్త టారిఫ్‌లు 2027 జనవరి 1 నుంచి అమల్లోకి వస్తాయని ఆయన స్పష్టం చేశారు. తమ దేశ వ్యవసాయ ఉత్పత్తులపై కెనడా అధిక సుంకాలను విధిస్తోందని, దీనివల్ల అమెరికా రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతోందని ట్రంప్ ఆరోపించారు. కెనడా వైఖరి కారణంగానే తమకు 60 బిలియన్ డాలర్ల వాణిజ్య లోటు ఏర్పడిందని ఆయన మండిపడ్డారు. ఇకపై కెనడాను ప్రత్యేక దేశంగా పరిగణించబోమని, వాణిజ్య వ్యవహారాల్లో ఆ దేశంతో కలిసి ముందుకు సాగడం కష్టంగా మారిందని వ్యాఖ్యానించారు. కెనడా వాణిజ్యంలో 95 శాతం వాటా అమెరికాతోనే ముడిపడి ఉందని, తమతోనే ఆ దేశానికి అత్యధిక అవసరం ఉందని ట్రంప్ పేర్కొన్నారు. అయితే, అమెరికాలో తయారైన వస్తువులకు మాత్రం ఈ సుంకాల నుంచి మినహాయింపు ఉంటుందని ఆయన వెల్లడించారు. ఇరు దేశాల మధ్య ఇటీవల జరిగిన వాణిజ్య చర్చలు విఫలమవ్వడంతోనే ట్రంప్ ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ట్రంప్ నిర్ణయంపై కెనడా ప్రధాని మార్క్ కార్నీ తీవ్రంగా స్పందించారు. అమెరికాపై ప్రతీకార సుంకాలను విధిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ సుంకాలు సెప్టెంబర్ 8 నుంచే అమల్లోకి వస్తాయని ఆయన వెల్లడించారు. ఇప్పటికే కెనడాకు చెందిన 20 బిలియన్ డాలర్ల విలువైన వస్తువులపై అమెరికా 50 శాతం సుంకాలను విధించిన నేపథ్యంలో, తాజా పరిణామాలతో ఇరు దేశాల మధ్య వాణిజ్య పోరు మరింత ముదిరే అవకాశం ఉంది.

## పుతిన్‌తో జైశంకర్ భేటీ..

## ప్రధాని మోదీ 'పర్సనల్ మెసేజ్' అందజేత

భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ సోమవారం మాస్కోలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పంపిన 'వ్యక్తిగత సందేశాన్ని' ఆయన పుతిన్‌కు అందజేశారు. అయితే ఆ 'పర్సనల్ మెసేజ్'లో ఏముందన్నది ఆయన వెల్లడించలేదు. ఈ సమావేశంలో ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలతో పాటు అంతర్జాతీయ పరిణామాలపై ఇరువురు నేతలు లోతుగా చర్చించారు. భారత్-రష్యా మధ్య వాణిజ్యం, ఆర్థిక, శాస్త్ర సాంకేతిక, సాంస్కృతిక సహకారంపై జరిగిన 27వ అంతర్-ప్రభుత్వ కమిషన్ సమావేశం వివరాలను జైశంకర్, ఈ సందర్భంగా పుతిన్‌కు వివరించారు. రష్యా ఉప ప్రధాని డెనిస్ మాంటురోవ్‌తో కలిసి జైశంకర్ ఈ సమావేశానికి సంయుక్తంగా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పుతిన్ మాట్లాడుతూ, భారత్-రష్యా మధ్య చిరకాలంగా అత్యంత దృఢమైన సంబంధాలు కొనసాగుతున్నాయని ప్రశంసించారు.

# అంతర్జాతీయ మార్కెట్లకు మన వ్యవసాయ ఉత్పత్తులు

-మొదటిపేజీ తరువాయి

దేశంలోనే అతిపెద్ద నాన్--జీఎంఓ ఎక్స్‌పాండబుల్ పాప్‌కార్న్ ప్రాసెసింగ్ యూనిట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ 17,500 మంది రైతులు 40 వేల ఎకరాల్లో నాన్--జీఎంఓ హైబ్రిడ్ మొక్కజొన్నను సాగు చేస్తున్నారని, దేశవ్యాప్తంగా పాప్‌కార్న్ ఉత్పత్తిలో గార్మె సంస్థకు 70 శాతం వాటా ఉందన్నారు. నూజివీడు పాప్‌కార్న్‌ను ఆసియా మార్కెట్‌తో పాటు ప్రపంచ మార్కెట్‌కు ఎగుమతి చేయాలని ఆకాంక్షించారు. ఆంధ్రా పాప్‌కార్న్, అరకు కాఫీ, కోస్తా కోకో, పసుపు, మిరప, మొక్కజొన్న, ఆక్వా తదితర ఉత్పత్తులను మంచి బ్రాండ్‌లుగా అభివృద్ధి చేసి అంతర్జాతీయ మార్కెట్లకు తీసుకెళ్లాలని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్న వాటిలో కేవలం 10 శాతం మాత్రమే ప్రాసెసింగ్ చేయగలుగుతున్నామని, ప్రాసెసింగ్ పెరిగితే అధిక సంపద ఆర్జించే అవకాశం ఉంటుందని తెలిపారు. యువత ఈ రంగంపై దృష్టి సారించి ప్రతి కుటుంబంలో ఒక పారిశ్రామికవేత్తగా ఎదగాలని పిలుపునిచ్చారు. వచ్చే 20--30 ఏళ్ల అవసరాలకు అనుగుణంగా పంటల విధానంలో మార్పులు రావాలని, రాయలసీమను ఉద్యాన పంటల హబ్‌గా అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. రూ.35 వేల కోట్లతో 36 సాగునీటి ప్రాజెక్టులను ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేస్తామని, చింతలపూడి ప్రాజెక్టును పూర్తిచేయడంతో పాటు వెలిగొండ ప్రాజెక్టును ఈ నెలాఖరులో ప్రారంభించి పలు




జిల్లాలకు నీరు అందిస్తామని చెప్పారు. నీటి భద్రత సాధించి ప్రతి ఎకరాకు నీరు అందించడమే లక్ష్యమన్నారు. గోదావరి--కృష్ణా, తుంగభద్ర, పెన్నా--కావేరీ నదుల అనుసంధానం ద్వారా పలు రాష్ట్రాల్లో నీటి సమస్యలకు పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. గంగా, మహానది, గోదావరి నదులను కూడా అనుసంధానం చేస్తే వేల టీఎంసీల నీటిని సద్వినియోగం చేసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో మంత్రులు నారా లోకేష్, కె. అచ్చెన్నాయుడు, కొలుసు పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

# పులివెందుల దాహార్తికి శాశ్వత పరిష్కారం

-మొదటిపేజీ తరువాయి

మిషన్ కింద రూ. 480 కోట్ల అంచనా వ్యయంతో పనులు ప్రారంభించింది. కేంద్రం నిధులు సమృద్ధిగా మంజూరు చేసినా, గత ప్రభుత్వ హయాంలో పనులు మాత్రం ముందుకు సాగలేదు. ఈ ప్రాజెక్టు పట్ల తీవ్ర నిర్లక్ష్యం వహించారు. కేవలం అరకొరగా పైప్‌లైన్లు వేయడం మినహా పెద్దగా పనులేమీ పూర్తి చేయలేదు. పైగా, జరిగిన ఆ కాస్త పనుల్లోనూ కనీస నాణ్యతా ప్రమాణాలు పాటించలేదనే విమర్శలు ఉన్నాయి.

**మరో నాలుగేళ్లు పొడిగింపు**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పరిస్థితి పూర్తిగా మారిపోయింది. జల్ జీవన్ మిషన్ పనుల మీద జరిగిన తొలి సమీక్షలోనే ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ పథకాన్ని ప్రాధాన్య క్రమంలో ముందుకు తీసుకువెళ్లాలని దిశానిర్దేశం చేశారు. అయితే అప్పటికే జల్ జీవన్ మిషన్ గడువు ముగిసిపోయింది. దీనివల్ల కేంద్రం వద్ద ఉన్న మిగులు నిధులు ఖర్చు చేసేందుకు వీలు లేకుండా పోయింది. ఈ నేపథ్యంలో వెంటనే రంగంలోకి దిగిన పవన్ కల్యాణ్, కేంద్రంతో సంప్రదింపులు జరిపారు. ఆయన చేసిన ప్రత్యేక ప్రయత్నాలతో జల్ జీవన్ మిషన్‌ను మరో నాలుగేళ్ల పాటు పొడిగించేందుకు కేంద్రం సానుకూలంగా స్పందించి అంగీకారం తెలిపింది. దీంతో పులివెందుల మెగా తాగునీటి సరఫరా పథకానికి మళ్లీ ఊపిరి పోసినట్లయింది.

**96 శాతం పనులు పూర్తి**

నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసేందుకు పవన్ కల్యాణ్ ప్రత్యేక చర్యలు చేపట్టారు. గాడి తప్పిన పనులను దారిలోకి తెచ్చి, పనులు వేగవంతంగా పూర్తయ్యేలా నిరంతరం పర్యవేక్షించారు. ఆయన నిబద్ధత ఫలితంగా ప్రాజెక్టులో రూ. 426 కోట్ల విలువైన 96 శాతం పనులు ఇప్పటికే పూర్తయ్యాయి. ఒక్క పులివెందుల తాగునీటి పథకానికే దాదాపు రూ. 280 కోట్లు కేటాయించి పనుల్లో వేగం పెంచారు. ప్రస్తుతం పులివెందుల, సింహాద్రిపురం మండలాలకు ఈ పథకం ద్వారా సురక్షిత తాగునీరు అందుతోంది. అటు లింగాల మండలం పరిధిలోని 27 ఆవాసాలకు గాను 24 ఆవాసాలకు త్వరలోనే తాగునీరు అందనుంది.

**తుది దశకు చేరిన నిర్మాణాలు**

ఈ వాటర్ గ్రిడ్ ప్రాజెక్టులో అత్యంత కీలకమైన ఇంటేక్ వెల్ పునరుద్ధరణ పనులు ఇప్పటికే పూర్తయ్యాయి. 65 మిలియన్ లీటర్ల సామర్థ్యం గల నీటి శుద్ధి ప్లాంట్లు కూడా పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చాయి. మొత్తం 1,111 కిలోమీటర్ల పైప్‌లైన్ నిర్మాణానికి గాను ఏకంగా 1,106 కిలోమీటర్ల మేర పనులు పూర్తయ్యాయి. ఓవర్‌హెడ్ ట్యాంకులు, గ్రౌండ్ లెవల్ రిజర్వాయర్ల నిర్మాణాలు దాదాపు తుది దశకు చేరుకున్నాయని ఉప ముఖ్యమంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో వెల్లడించింది. ప్రజలకు ప్రాథమిక అవసరమైన తాగునీటిని అందించేందుకు, రాజకీయాలకు అతీతంగా కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని స్పష్టం చేసింది. ఈ దిశగా గ్రామీణ తాగునీటి సరఫరా విభాగం అధికారులు ఈ మెగా వాటర్ గ్రిడ్ పనులను శరవేగంగా ముందుకు తీసుకువెళ్తున్నారు.

## టెక్నాలజీతో ప్రభుత్వ సేవలు మరింత సులభతరం

ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత సులభంగా, వేగంగా అందాలని, ఇందుకోసం ఏఐ అసిస్టెంట్, బ్లాక్ చెయిన్ వంటి అత్యాధునిక టెక్నాలజీని వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఏ ఒక్కరూ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేని విధంగా పాలన ఉండాలని స్పష్టం చేశారు. సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కోసం పదేపదే వాటిని అప్‌లోడ్ చేసే పనిలేకుండా 'డేటా ఇంటిగ్రేషన్' విధానాన్ని అమలు చేయాలని సూచించారు. సోమవారం సచివాలయంలో ఆర్టీజీఎస్‌పై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్ని శాఖలు తమ సమర్థతను పెంచుకుని, నాణ్యమైన సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రాష్ట్రంలో వ్యవసాయ రంగం పరిస్థితిని అధికారులు సీఎంకు వివరించారు. ఈసారి పంటల దిగుబడి సాధారణం కన్నా 20 శాతం తగ్గే అవకాశం ఉందని అంచనా వేశారు. కృష్ణా డెల్టాకు సెప్టెంబర్ నెలాఖరు వరకు పట్టిసీమ ద్వారా నీరందించగలమని తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం, ప్రస్తుతం సాగులో ఉన్న పంటలకు నీటి కొరత లేకుండా చూడాలన్నారు. సాగు ప్రారంభించని చోట్ల వరికి బదులు ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలని ఆదేశించారు. రైతులకు పంపే క్రాప్ అలర్ట్‌లపై తీసుకుంటున్న చర్యలను కూడా పర్యవేక్షించాలని, తాగునీటికి ఎలాంటి ఇబ్బంది రాకుండా చూడాలని స్పష్టం చేశారు. అలాగే, ప్రజారోగ్యంపై కూడా ముఖ్యమంత్రి సమీక్షించారు. రాష్ట్రంలో డెంగీ, మలేరియా వ్యాధుల నివారణకు వ్యాధి ప్రబలుతున్న హాట్‌స్పాట్‌లను గుర్తించి, తక్షణ నియంత్రణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అయితే, గతేడాదితో పోలిస్తే ఈసారి డెంగీ కేసులు గణనీయంగా తగ్గాయని అధికారులు వివరించారు. గత ఏడాది ఇదే సమయానికి 1,361 కేసులు నమోదు కాగా, ఈ ఏడాది ఇప్పటివరకు 401 కేసులు మాత్రమే నమోదైనట్టు తెలిపారు. రాష్ట్రాన్ని కార్బన్ న్యూట్రల్ లక్ష్యం వైపు నడిపించాలని సీఎం ఆకాంక్షించారు. ఇందుకోసం పునరుత్పాదక ఇంధన వనరులపై, ముఖ్యంగా సోలార్ రూఫ్ టాప్‌ల ఏర్పాటుపై దృష్టి సారించి, ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని అధికారులకు సూచించారు.

## స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ పేరుతో దుష్ప్రచారం
## ఇలాంటివి నమ్మొద్దు

-మొదటిపేజీ తరువాయి

వైరల్ అవుతున్న ఎన్నికల తేదీలు, షెడ్యూల్ నిజమేనా అంటూ వివరణ కోరుతూ కమిషన్ కార్యాలయానికి పెద్ద ఎత్తున ఫోన్ కాల్స్ వస్తున్నాయని అనీల్‌చంద్రపునేఠా గుర్తు చేశారు. ప్రచారంలో ఉన్న ఈ సమాచారం పూర్తిగా అవాస్తవమని, ఎలాంటి ధ్రువీకరణ లేని ఇటువంటి వార్తలను ఇతరులకు ఫార్వార్డ్ చేయొద్దని విజ్ఞప్తి చేశారు. ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారాన్ని సృష్టించి, ప్రజలను గందరగోళానికి గురి చేసే వారిపై సైబర్ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

స్థానిక ఎన్నికలకు సంబంధించిన ఏ విధమైన అధికారిక సమాచారమైనా కమిషన్ నేరుగా పత్రికా ప్రకటన లేదా మీడియా సమావేశం ద్వారా మాత్రమే ప్రజల దృష్టికి తీసుకువస్తుందని పునేఠా స్పష్టం చేశారు. అనధికారిక వనరులు, సోషల్ మీడియా వేదికల ద్వారా వచ్చే సమాచారాన్ని అధికారికమైనదిగా పరిగణించరాదని కోరారు. తదుపరి అధికారిక ప్రకటన వెలువడే వరకు ప్రజలు ప్రజాప్రతినిధులు ధ్రువీకరించిన అధికారిక సమాచారంపైనే ఆధారపడాలని సూచించారు.

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం సన్నద్ధమవుతోంది. ఇప్పటికే 87 పుర, నగరపాలికలతో పాటు 13,341 గ్రామ పంచాయతీల్లో ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉన్నట్లు రాష్ట్ర పురపాలక, పంచాయతీరాజ్ శాఖలు స్పష్టం చేశాయి. ఎన్నికల సన్నద్ధతపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా నిర్వహించిన ఉన్నతస్థాయి సమావేశంలో ఈ మేరకు రెండు శాఖలు వేర్వేరుగా నివేదికలు సమర్పించాయి.

డివిజన్లు, వార్డుల పునర్విభజనపై కోర్టుల్లో ఉన్న కేసులు పరిష్కారమైతే 87 పుర, నగరపాలక సంస్థలు, నగర పంచాయతీల్లో ఎన్నికల ప్రక్రియను వెంటనే ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నట్లు పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ స్పష్టం చేసింది. కోర్టు తీర్పు ప్రభుత్వానికి అనుకూలంగా వచ్చిన 20 రోజుల్లోనే వంద చోట్ల పునర్విభజన ప్రక్రియను పూర్తి చేస్తామని వెల్లడించింది.

# ఏపీలో ఫ్రెండ్లీ పోటీ తప్పదా

స్వర్ణసాగరం విజయవాడ

రాష్ట్ర స్థాయిలో తెలుగుదేశం, జనసేన, బీజేపీలు కలిసి ఉమ్మడిగా అధికారంలో ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయికి వచ్చేసరికి స్థానిక సంస్థల ఎన్నికల సమీకరణాలు పూర్తిగా భిన్నమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. అసెంబ్లీ , పార్లమెంట్ ఎన్నికల్లో సీట్ల సర్దుబాటు సాధ్యమైనప్పటికీ, గ్రామ పంచాయతీ, వార్డు, ఎంపీటీసీ స్థాయిల్లో ప్రతి గ్రామంలోనూ తరతరాలుగా?రాష్ట్ర స్థాయిలో తెలుగుదేశం, జనసేన, బీజేపీలు కలిసి ఉమ్మడిగా అధికారంలో ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయికి వచ్చేసరికి స్థానిక సంస్థల ఎన్నికల సమీకరణాలు పూర్తిగా భిన్నమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. అసెంబ్లీ , పార్లమెంట్ ఎన్నికల్లో సీట్ల సర్దుబాటు సాధ్యమైనప్పటికీ, గ్రామ పంచాయతీ, వార్డు, ఎంపీటీసీ స్థాయిల్లో ప్రతి గ్రామంలోనూ తరతరాలుగా ఉన్న స్థానిక వర్గ పోరాటాలు, వ్యక్తిగత పట్టు ఈ ప్రక్రియను సంక్లిష్టం చేస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి నాయకుడూ తన సొంత ఉనికిని కాపాడుకోవాలని భావించడం వల్ల పార్టీ అధిష్ఠానాల నిర్ణయాలకు లోబడి సీట్లను త్యాగం చేయడం క్షేత్రస్థాయి కేడర్‌కు కష్టతరంగా మారుతోంది.గ్రామ రాజకీయాల్లో దశాబ్దాలుగా ఉన్న స్థానిక ఆధిపత్య పోరాటాలు కూటమి ఐక్యతకు ప్రధాన పరీక్షగా మారాయి. ఒకే పంచాయతీ లేదా వార్డులో టీడీపీ, జనసేన పార్టీల నుంచి బలమైన నాయకులు ఉండటం వల్ల, ఏ ఒక్కరికి టికెట్ ఇచ్చినా రెండో వర్గంలో తీవ్ర అసంతృప్తి చెలరేగే అవకాశం ఉంది. గ్రామాల్లో తమ ఉనికి కోల్పోతే భవిష్యత్ రాజకీయ భవితవ్యం ప్రమాదంలో పడుతుందని కింది స్థాయి నాయకులు ఆందోళన చెందుతున్నారు. అధిష్ఠానం ఒత్తిడి తెచ్చినా స్థానికంగా సర్దుబాటు కావడం అసాధ్యమని భావించే ప్రాంతాల్లో స్వతంత్రులుగానైనా బరిలోకి దిగాలనే ధోరణి స్పష్టంగా కనిపిస్తోంది.అధికారికంగా ఒకే అభ్యర్థిని బలవంతంగా రుద్దడం కంటే స్నేహపూర్వక పోటీలు ఖాయంగా కనిపిస్తోంది. పంచాయతీ ఎన్నికలు పార్టీ చిహ్నాల ప్రాతిపదికన జరగకపోవడం కూడా క్షేత్రస్థాయి నాయకులకు తమ వ్యక్తిగత బలాన్ని నిరూపించుకునే అవకాశాన్ని కల్పిస్తుంది. రెండు కూటమి పార్టీల నేతలు బరిలో ఉన్నప్పటికీ, ప్రచారంలో హద్దులు దాటకుండా విపక్ష వైఎస్సార్‌సీపీకి మైలేజ్ రాకుండా చూసుకోవాల్సిన అవసరం కనిపిస్తోంది.కూటమి అధిష్ఠానానికి స్థానిక సమన్వయం అతిపెద్ద పరీక్షగా నిలవనుంది. సమన్వయ కమిటీల ద్వారా సర్దుబాటు ప్రక్రియను ముందస్తుగానే పూర్తి చేయడం, నామినేటెడ్ లేదా ఇతర స్థానిక పదవుల హామీలతో అసంతృప్త నేతలను బుజ్జగించడంపై నాయకత్వం దృష్టి సారించింది. కింది స్థాయిలో ఘర్షణ వాతావరణం ఏర్పడితే అది ప్రభుత్వంపై ఉన్న సానుకూలతను ప్రభావితం చేస్తుందనే భావనతో, ప్రతి నియోజకవర్గంలో మంత్రులు, ఎమ్మెల్యేలు నేరుగా రంగంలోకి దిగి సర్దుబాటు చేసే ప్రయత్నాలు గట్టిగా చేయాల్సి ఉంది.

## పీజీఆర్ఎస్‌కు 94 ఫిర్యాదులు

- బాధితులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్న పోలీసు అధికారులు



విజయవాడ, స్వర్ణసాగరం

జిల్లా పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)కు 94 ఫిర్యాదులు అందాయి. పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖరబాబు ఆదేశాల మేరకు డీసీపీ ఏబీటీఎస్ ఉదయారాణి, ఏసీపీ వెంకటేశ్వరరావు కార్యక్రమాన్ని నిర్వహించారు. బాధితుల నుంచి నేరుగా ఫిర్యాదులు స్వీకరించి వారితో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. వచ్చిన ఫిర్యాదుల్లో భూ, ఆస్తి వివాదాలు, నగదు లావాదేవీలకు సంబంధించి 36, భార్యాభర్తలు, కుటుంబ కలహాలకు సంబంధించి 4, వివిధ మోసాలపై 10, మహిళా సంబంధిత నేరాలపై 9, కొట్లాటలకు సంబంధించి 5, దొంగతనాలపై 5, ఇతర సమస్యలకు సంబంధించి 25 ఫిర్యాదులు ఉన్నాయి. ఫిర్యాదులను పరిశీలించి బాధితుల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు సూచనలు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి
## - డీఆర్వో కే. శ్రీధర్‌రెడ్డి




మచిలీపట్నం, స్వర్ణసాగరం

ప్రజల నుంచి అందుతున్న అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా రెవెన్యూ అధికారి కే. శ్రీధర్‌రెడ్డి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో నిర్వహించిన 'మీకోసం' కార్యక్రమంలో ఆయన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కెఆర్ఆర్‌సీ ఎస్‌డీసీ పి. నీలకంఠేశ్వరరెడ్డి, మెప్మా పీడీ సాయిబాబు, దిశ పోలీస్‌స్టేషన్ సీఐ వి. వెంకటేశ్వరరావుతో కలిసి అర్జీలను స్వీకరించారు. వివిధ సమస్యలపై వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు నిబంధనల మేరకు పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని డీఆర్వో సూచించారు. అర్జీల పరిష్కారంలో జాప్యం లేకుండా, ఫిర్యాదుదారులకు సమస్య పరిష్కారంపై తగిన సమాచారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ మంత్రి కారుమూరికి
## 2 వారాల జ్యుడీషియల్ రిమాండ్

-మొదటిపేజీ తరువాయి

విధించింది. కారుమూరిని ఈడీ అధికారులు చంచల్‌గూడ జైలుకు తరలించనున్నారు. మద్యం రవాణా కుంభకోణంలో కారుమూరి నిందితుడిగా ఉన్నారు. తొలుత కారుమూరి నాగేశ్వరరావు రిమాండ్‌పై కోర్టులో రెండు గంటలకు పైగా వాదనలు కొనసాగాయి. ఇరువర్గాల వాదనలు విన్న న్యాయమూర్తి రిమాండ్‌పై తీర్పును రిజర్వ్ చేశారు. అనంతరం రెండు వారాల జ్యుడీషియల్ రిమాండ్ విధించారు. మిత్రుడి ఇంట్లో తలదాచుకున్న కారుమూరి అంతకుముందు గాంధీ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించిన తరువాత కారుమూరిని ఈడీ కోర్టులో హాజరు పరిచారు. అయితే ముందస్తు అరెస్టును ఊహించి మిత్రుడి ఇంట్లో తలదాచుకున్న కారుమూరి నాగేశ్వరరావును ఈడీ అధికారులు నిన్న (ఆదివారం) మజీద్‌బండలోని షార్క్ హైట్స్ అపార్ట్‌మెంట్‌లో అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. ఇదే కేసులో ఇప్పటికే కారుమూరి కుమారుడు సునీల్‌కుమార్‌తో పాటు వాసుదేవరెడ్డి, రాజ్ కెసిరెడ్డిని ఈడీ అధికారులు అరెస్టు చేశారు. మద్యం రవాణా కాంట్రాక్టులో భారీగా అక్రమాలు జరిగినట్లు ఈడీ ఆరోపణలున్నాయి. రవాణా ధరను కిలోమీటర్‌కు రూ.13 నుంచి రూ.35కు పెంచినట్లు ఈడీ అధికారులు గుర్తించారు. సుమారు రూ.195.33 కోట్ల మేర అక్రమ లబ్ధి పొందినట్లు ఆరోపణలు ఉన్నాయి. సునీల్‌కుమార్ ఇంట్లో రోలెక్స్ వాచీలు, రేంజ్ రోవర్ స్వాధీనం చేసుకున్నారు. హవాలా లావాదేవీల్లో కారుమూరికి రూ.15 కోట్లు చేరినట్లు ఈడీ దర్యాప్తులో వెల్లడైనట్లు సమాచారం. కారుమూరికి సంబంధించిన రూ.87.7 కోట్ల ఆస్తులను ఇప్పటికే ఈడీ జప్తుచేసింది. ఈ కేసులో తనకు ఎలాంటి సంబంధం లేదని కావాలనే రాష్ట్ర ప్రభుత్వం తనపై కుట్రలు చేస్తోందని కారుమూరు నాగేశ్వరరావు ఆరోపిస్తున్నారు.

**ఈడీ విచారణలో వెల్లడి**

మరోవైపు కోస్తాంధ్రలో రవాణా వాహనాల కోసం సుదర్శన్ కన్‌స్ట్రక్షన్స్ అనే సంస్థతో సిగ్మా సంస్థ ఒప్పందం కుదుర్చుకుందని సిట్ తెలిపింది. ఈ సంస్థను నాటి మంత్రి, వైఎస్సార్సీపీ నేత కారుమూరి నాగేశ్వరరావు రంగంలోకి దించారని తన కుమారుడు కారుమూరి సునీల్, కోడలు కీర్తి ఆ సంస్థతో మరో ఒప్పందం చేసుకున్నట్లు సృష్టించారని గుర్తించింది. పేరుకే సుదర్శన్ కన్‌స్ట్రక్షన్ తప్ప నిర్వహణ మొత్తం కారుమూరి నాగేశ్వరరావు, ఆయన కుమారుడు సునీలే చూసుకున్నారని సిట్ దర్యాప్తులో తేలింది. ఈడీ విచారణలోనూ ఇదే వెల్లడైంది. సుదర్శన్ కన్‌స్ట్రక్షన్ సంస్థ వల్లు సందీప్ అనే వ్యక్తిదని సిగ్మా నుంచి ఆ సంస్థ ఖాతాల్లోకి రూ.68 కోట్లు చేరగా అందులోంచి రూ.15 కోట్లు కారుమూరి నాగేశ్వరరావు, ఆయన కుమారుడు సునీల్, కోడలు కీర్తి ఖాతాల్లోకి జమైనట్లు వెల్లడైంది. మరికొంత సొమ్ము నగదు రూపంలో వారికి అందినట్లు ఈడీ గుర్తించింది. రెండు నెలల క్రితం ఎన్?ఫోర్స్?మెంట్ డైరెక్టరేట్ చేసిన సోదాల్లో ఈ హవాలా లావాదేవీల ఆధారాలు, సుదర్శన్ కన్‌స్ట్రక్షన్‌తో కుదిరినట్లు చెబుతున్న ఒప్పంద పత్రాలు లభ్యమయ్యాయి. ఒప్పందపత్రం అసలైనదేనా? హవాలా లావాదేవీల ఇతర వివరాలేంటనే కోణంలో ఈడీ దర్యాప్తు ముమ్మరం చేస్తోంది.

swarna sagaram_Swarna sagaram.qxd 8/25/2026 6:05 AM Page 1



# జ్ఞాన జ్యోతి 5వ రోజు శిక్షణ

## ఐసిడిఎస్ ఐరాల ప్రాజెక్టు డైరెక్టర్ నిర్మల

స్వర్ణ సాగరం పూతలపట్టు ఆగస్టు 24

పూతలపట్టు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు అంగన్వాడీ కార్యకర్తలకు జ్ఞాన జ్యోతి శిక్షణా కార్యక్రమంలో భాగంగా ఐదవ రోజు ఆరోగ్యం ,మరియు పోషణ పిల్లల సంరక్షణ, వంటి విషయాలపై అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఆరోగ్యమే మహాభాగ్యం పిల్లలు బంగారు భవిష్యత్తు అంగన్వాడీ కార్యకర్తలు మరియు తల్లిదండ్రులు ఉమ్మడి బాధ్యత, మొదటి 1000 రోజుల సంరక్షణ అత్యంత కీలక సమయం,85% పిల్లలు అభివృద్ధి ఈ



దశలో చెందుతుంది. బలమైన పునాది ఉజ్వల భవిష్యత్తు అభ్యసనకు అభివృద్ధి పునాది. సురక్షిత వాతావరణం అంగన్వాడి కార్యకర్త ప్రాథమిక సంరక్షకురాలు. అని అంగన్వాడీ



కార్యకర్తలకు తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో ఐరాల ప్రాజెక్టు ఆఫీసర్ నిర్మల డిఆర్పీలు సూపర్వైజర్లు భారతీయ, రమాదేవి మరియు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# కుంభాభిషేక వేడుకల్లో కామిరెడ్డి





పెళ్ళకూరు స్వర్ణసాగరం ఆగస్టు24.

మండలంలోని బంగారం పేట పంచాయతీ మోదుగులపాలెంలో నూతనంగా నిర్మించిన శ్రీఅంకాళమ్మ దేవస్థానం కుంభాభిషేక మహోత్సవ కార్యక్రమంలో సోమవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామారెడ్డి సత్యనారాయణరెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కుంభాభిషేక మహోత్సవానికి విచ్చేసిన సత్యనారాయణ రెడ్డికి స్థానికులు మేళతాళాలు, మంగళ



హారతులతో ఘన స్వాగతం పలికి శాలవతో సన్మానించారు.

అమ్మవారికి కొబ్బరికాయలు కొట్టి కర్పూర హారతులు పట్టి యువకులు తీర్చుకున్నారు. అనంతరం స్థానిక ప్రజలతోనూ మరియు వైఎస్ఆర్సిపి నాయకులతోనూ కలిసి అక్కడ ప్రజల జీవన విధానంపై ఆరా తీశారు. గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను, పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మోహన్, శ్రీనివాసుల రాజు, కృష్ణయ్య, వెంకటేశ్వర్లు, గురవయ్య, సురేష్, యాదయ్య, వీరాగయ్య, రాఘవయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గణనాథుని హుండీ లెక్కింపు

## స్వామి వారి హుండీ లెక్కింపును పర్యవేక్షిస్తున్న ఆలయ ఈవో పెంచల కిషోర్



కాణిపాకం, స్వర్ణ సాగరం ఆగస్టు 24:

కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయ కస్వామివారి హుండీ లెక్కింపు ద్వారా 19 రోజులకు రాబడిన ఆదాయం 1,47,12,236రూపాయలు,బంగారం 67.గ్రాములు వెండి 220 గ్రాములు,గో సంరక్షణ హుండీ ద్వారా 13,656రూపాయలు.నిత్య అన్నదానం హుండీ ద్వారా 1,57,974 రూపాయలుఎఫారిన్ కరెన్సీ యు ఎస్ ఏ 549. డాలర్స్ .యూఏఈ 1,145. దిర్హమ్స్ .సింగపూర్ 2. డాలర్స్ .సౌదీ 20. రియల్స్ .ఆస్ట్రేలియా 5. డాలర్స్ .కెనడా 30. డాలర్స్ .ఇంగ్లాండ్ 40. పౌండ్స్ ..యూరో 65. యూరో ,,కువైట్ 5. దినర్స్ ,,,న్యూజిలాండ్ 80.డాలస్ ఆదాయం వచ్చినట్లు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి పెంచల కిషోర్ తెలిపారు, ఈ హుండీ లెక్కింపులో పాల్గొన్నవారు, దేవస్థానం చైర్మన్ మణి నాయుడు, ట్రస్ట్ బోర్డు సభ్యులు శివప్రసాద్, చిత్తూరు అసిస్టెంట్ కమిషన్ చిట్టెమ్మ, ఏఈఓలు ఎస్వి కృష్ణారెడ్డి, హరిమాధవరెడ్డి, ధనంజయ, సిఎఫ్ఓ నాగేశ్వరరావు, పర్యవేక్షకులు కోదండపాణి, శ్రీధర్ బాబు, దేవస్థానం సిబ్బంది, సేవకులు, యూనియన్ బ్యాంక్ కాణిపాకం శాఖ, సేవకులు, తదితరులు పాల్గొన్నారు.

# పీలేరు టీడీపీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం

స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్



పీలేరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం ఆదివారం (ఆగస్టు 23, 2026) సాయంత్రం 4 గంటలకు నియోజకవర్గ ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సమావేశానికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ పరిశీలకులు మాసారపు సుబ్బయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో చేపట్టిన డోర్ టు డోర్ కార్యక్రమంపై ఆయన సమీక్ష నిర్వహించారు.ప్రస్తుతం డోర్ టు డోర్ కార్యక్రమం 20 శాతం మాత్రమే పూర్తయిందని, ఇంకా 80 శాతం కార్యక్రమం పూర్తి చేయాల్సి ఉందని సుబ్బయ్య తెలిపారు. కార్యకర్తలు, నాయకులు, బీఎల్ఏలు, క్లస్టర్ ఇన్‌చార్జులు, యూనిట్ ఇన్‌చార్జులు సమన్వయంతో పనిచేసి మిగిలిన కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త బాధ్యతగా పనిచేయాలని, రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్ ఎన్నికల్లో పీలేరు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే నంబర్ వన్‌గా నిలిపేందుకు కృషి చేయాలని సూచించారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలకు పలు సూచనలు, సలహాలు అందిస్తూ క్షేత్రస్థాయిలో పార్టీ కార్యక్రమాలను మరింత వేగవంతం చేయాలని మాసారపు సుబ్బయ్య కోరారు.

# సోమిరెడ్డి అవినీతి.. కాలుష్యమే ప్రమాదం: కాకాణి

## బల్కర్లతో ప్రజల ప్రాణాలకు ముప్పు.. బేరసారాలు కుదిరాకే అనుమతులు

ముత్తుకూరు: స్వర్ణ సాగరం

కూటమి ప్రభుత్వ పాలనలో అభివృద్ధి, సంక్షేమం కంటే అవినీతి, అరాచకమే పెరిగిపోయిందని మాజీ మంత్రి, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు డాక్టర్ కాకాణి గోవర్ధన్‌రెడ్డి విమర్శించారు. ముత్తుకూరు మండలం పైనాపురం, బ్రహ్మదేవం, ముత్తుకూరు గ్రామాల్లో సోమవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో సర్వేపల్లి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామని కాకాణి పేర్కొన్నారు. ప్రస్తుతం కూటమి పాలనలో అవినీతి, అరాచకం, అన్యాయాలు తప్ప అభివృద్ధి, సంక్షేమం కనిపించడం లేదని ప్రజలు తన వద్ద ఆవేదన వ్యక్తం



చేస్తున్నారని తెలిపారు.

**బల్కర్లతో ప్రాణాలకు ముప్పు...**ముత్తుకూరు గ్రామంలోకి బూడిద బల్కర్లను అనుమతిం చకుండా గతంలో టీడీపీ



నాయకులు ధర్నాలు నిర్వహించారని, అయితే బేరసారాలు కుదిరిన అనంతరం తిరిగి బల్కర్లను అనుమతిస్తున్నారని కాకాణి ఆరోపించారు. బల్కర్ల రాకపోకలతో ప్ర

తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

# కార్యకర్తలకు కష్టం వస్తే తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది.

## పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళి మోహన్



స్వర్ణ సాగరం పూతలపట్టు ఆగస్టు 24

పూతలపట్టు మండలం, పంటపల్లి గ్రామానికి చెందిన దివంగత టిడిపి కార్యకర్త. చిన్న రెడ్డిప్ప నాయుడు అకాల మరణం పార్టీకి తీరని లోటు, పూతలపట్టు మండల పార్టీ కార్యాలయంలో పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీ మోహన్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.పార్టీ తరపున మంజూరైన ₹5,00,000/- (ఐదు లక్షల రూపాయల) ప్రమాద బీమా చెల్లింపు పత్రాన్ని చిన్న రెడ్డిప్ప నాయుడు నామినీ యశోద కి ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారి కుటుంబానికి పార్టీ అన్నివేళలా తోడుగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాణిపాక దేవస్థానం బోర్డు సభ్యులు నాగరాజు నాయుడు పూతలపట్టు మండల టిడిపి కన్వీనర్ దొరబాబు చౌదరి తో పాటు మండల తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# వినతులను క్షేత్రస్థాయిలో పరిశీలించండి.

స్వర్ణ సాగరం చిత్తూరు ఆగస్టు 24





ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో అందే వినతులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని కమిషనర్ పి నరసింహ ప్రసాద్ చెప్పారు. సోమవారం నగర పాలక కార్యాలయంలో పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పీజీఆర్ఎస్ కార్యక్రమంలో అందే వినతులను క్షేత్రస్థాయిలో విచారించి, పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. గతవారం అందిన వినతుల పరిష్కారంపై సమీక్షించారు. సోమవారం నాటి కార్యక్రమంలో ఇంజనీరింగ్ -3, టిడ్కో -3, రెవెన్యూ -1, ప్రజారోగ్య విభాగం -1, పింఛను -1 చొప్పున మొత్తం 9 వినతులు అందాయి. కార్యక్రమంలో సహాయ కమిషనర్ ఎ ప్రసాద్, ఎంఈ చంద్రశేఖర్ రెడ్డి, ఏసీపీ నాగేంద్ర, ఎంహెచ్వో డా. అనిల్ కుమార్, డీఈ శ్రావణి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# భక్తుల సౌకర్యార్థం త్రాగునీరు

## హుండీ లెక్కింపును పర్యవేక్షిస్తున్న ఆలయ ఈవో పెంచల కిషోర్



కాణిపాకం, స్వర్ణ సాగరం ఆగస్టు 24

కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము మరియు దేవాదాయ ధర్మాదాయ శాఖ వారి ఆదేశాల మేరకు కాణిపాకం ఆలయం నందు భక్తుల సౌకర్యార్థం త్రాగునీరు (మంచినీరు) ఆలయ పరిసర ప్రాంతాల్లో, క్యూలైన్లు, మాడా వీధులలో కూడలి నందు భక్తుల వద్దకి వచ్చి సరఫరా ఇచ్చులాగా మనుషలను ఏర్పాటుచేసి సోమవారం నుంచి ప్రారంభించడం జరిగింది, కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ మణి నాయుడు , మరియు దేవస్థానం ఈ.ఓ పెంచల కిషోర్ కిషోర్ , ఏఈఓ ఎస్వి కృష్ణారెడ్డి, తదితరులు ఉన్నారు.

# కేవీబీపురంలో ప్రకృతి వ్యవసాయ శిక్షణా కార్యక్రమం



స్వర్ణ సాగరం కె వి బి పురం:

తిరుపతి జిల్లా, కేవీబీపురం మండలంలో ప్రకృతి వ్యవసాయం జెడ్ బి ఎన్ ఎఫ్ /ఏపీ సి ఎం ఎఫ్ సిబ్బంది ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమం జరిగింది.కేవీబీపురం మండల ఫార్మర్ మాస్టర్ ట్రైనర్స్ ఎఫ్ ఎం టి ఇస్ వెంకటాచలం, గణేష్, సిద్దమ్మ ఆధ్వర్యంలో బి ఆర్ సి పాయింట్ పర్సన్ లకు ఈ శిక్షణ నిర్వహించారు.వారి ఆహ్వానం మేరకు కేవీబీపురం మండల అధ్యక్షులు, తిరుపతి జిల్లా జనసేన పార్టీ అబ్జర్వర్ కమిటీ సభ్యులు శ్రీ వి. థామస్ ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు.ఈ సందర్భంగా థామస్ గారు మాట్లాడుతూ నేటి మానవ ఆరోగ్యానికి ప్రకృతి వ్యవసాయం ఎంత అవసరమో వివరించారు. రసాయనాలు లేని పంటల వల్లే ఆరోగ్యకరమైన భవిష్యత్తు సాధ్యమని, రైతులు అందరూ ప్రకృతి వ్యవసాయం వైపు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ సి పాయింట్ పర్సన్ లు, రైతులు పాల్గొన్నారు.

# అమరావతి ఛాంపియన్ షిప్ వేడుకలలో కె.వి.బి పురం మండల టీడీపీ నాయకులు




**స్వర్ణ సాగరం కె వి బి పురం:**

తిరుపతి ఎస్.వి యూనివర్సిటీ గ్రౌండ్స్ నందు తారకరామ స్టేడియం వేదికగా జరుగుతున్న అమరావతి ఛాంపియన్ షిప్ వేడుకలను ప్రత్యక్షంగా వీక్షిస్తున్న కె.వి.బి పురం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మునస్వామి యాదవ్, సింగిల్ విండో చైర్మన్ ప్రకాష్ నాయుడు, క్లస్టర్ 4 ఇంచార్జి దొరబాబు నాయుడు, పాలేకర్ సంఘ కన్వీనర్ వెంకటకృష్ణయ్య, యూనిట్ ఇంచార్జి వాసు నాయుడు. అనంతరం ఆ కార్యక్రమానికి విచ్చేసిన పలువురు మంత్రులను, ఎమ్మెల్యేలను మరియు పార్టీ అగ్రనేతలను మర్యాదపూర్వకంగా కలిశారు

# చిత్తూరు టిడిపి పార్టీకి వసంతన్న మరణం తీరనిలోటు

## టిడిపి సీనియర్ నాయకులు మోతుకూరి సోమశేఖర్ నాయుడు




**ఐరాల, స్వర్ణసాగరం ఆగస్టు 24 :**

ఐరాల సోదరుడు ఆత్మీయుడు నా శ్రేయోభిలాషి చిత్తూరు నగరంలో తెలుగుదేశం పార్టీ స్థాపించిన నాటినుండి అలుపు ఎరగక నిత్యం పార్టీ శ్రేయస్సు కోసం కార్యకర్తల ఉన్నత కోసం కృషిచేసిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాజీ కార్పొరేటర్ చెరుకూరి వసంత్ కుమార్ వీ.కే. ఆకస్మిక మరణం మాకు ఎంతో తీరని లోటు ఆయన ఆత్మకి శాంతి చేకూరాలని కోరుకుంటూ వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను అని పూతలపట్టు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మోతుకూరి సోమశేఖర్ నాయుడు తీవ్ర విచారం వ్యక్తం చేశారు ఆయన మృతి తీవ్రంగా కలచివేసిందని సంతాపం తెలియజేస్తున్నానని తెలిపారు.

# కబేళాలకు తరలిస్తున్న గోవుల రక్షణ అడ్డుకున్న పోలీసులు

## - సీఐ సురేంద్ర బాబుకు బోలా శీను అభినందనలు



**మనుబోలు, స్వర్ణ సాగరం :**

వెంకటాచలం మండలం పరిధిలో అక్రమంగా తరలిస్తున్న 59 ఎద్దులు, దూడలను సమయస్ఫూర్తితో స్వాధీనం చేసుకున్న వెంకటాచలం సీఐ సురేంద్ర బాబు, పోలీస్ సిబ్బందికి సర్వేపల్లి నియోజకవర్గ ఏఎంసీ డైరెక్టర్ బోలా శీను సోమవారం ప్రత్యేక కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా బోలా శీను మాట్లాడుతూ... "ప్రపంచంలోని ప్రతి మానవుడికి జీవనాధారమైన గోమాతలను కాపాడిన పోలీస్ సిబ్బందికి మా శిరసు వంచి నమస్కరిస్తున్నాము. ఇలాంటి అక్రమ రవాణా చర్యలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటున్న అధికారులకు, అలాగే వార్తను ప్రజలకు చేరవేస్తున్న మీడియా మిత్రులకు హృదయపూర్వక ధన్యవాదాలు" అని పేర్కొన్నారు.గోసంరక్షణకు పాటుపడుతున్న అధికారుల సేవలు అభినందనీయమని, భవిష్యత్తులోనూ ఇలాంటి సామాజిక స్పృహతో కూడిన చర్యలు కొనసాగాలని ఆయన ఆకాంక్షించారు.జై గోమాత! జై భారత్ మాత! సదా భారత్ మాత సేవలో, అంటూ నినాదం చేశారు.

# బంగారుపాళ్యం మండలంలో హైకోర్టు ఆదేశాలు పాటించని అధికారులు

**బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.ఆగస్టు 24**



బంగారుపాళ్యం మండల పరిధిలోని తుంబకుప్పం గ్రామపంచాయతీలో ప్రధాన రహదారి ఆక్రమణలపై గత రెండు సంవత్సరములుగా పోరాడుతున్న చిత్తూరు జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి ఆర్.ఎన్.జ్యోతినాథ్ సోమవారం పత్రికాముఖంగా మాట్లాడుతూ మండల మరియు జిల్లా అధికారులకు గౌరవ హైకోర్టుపై నమ్మకం లేదని విమర్శించారు .తుంబ కుప్పం ప్రధాన రహదారి ఆక్రమణలను తొలగించాలని గౌరవ హైకోర్టు 10 నెలల క్రితం పంచాయితీ కార్యదర్శి మరియు మండల పరిషత్ అధికారులను స్పష్టంగా ఆదేశించినప్పటికీ హైకోర్టు ఆదేశాలను లెక్క చేయలేదని తెలిపారు. మండల స్థాయి అధికారులు ఆక్రమణదారులకు కొమ్ముకాస్తూ హైకోర్టు ఆదేశాలను కూడా కాలరాస్తున్నారని తెలిపారు. గ్రామస్తుల ప్రాణాలను హరిస్తున్న రహదారి ఆక్రమణలను తొలగించాలని గత సంవత్సరం సెప్టెంబర్ 19వ తేదీన హైకోర్టు ఆక్రమణలను తొలగించాలని స్పష్టంగా తీర్పునిచ్చినప్పటికీ అధికారులు హైకోర్టు తీర్పును పెడచెవిన పెట్టారని తెలిపారు. గ్రామ మండల జిల్లా స్థాయి అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేసిన అనంతరం హైకోర్టు నందు కంటెంట్ కేసు నమోదు చేయడం జరిగిందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.ఎన్. జ్యోతినాథ్ తెలిపారు. ఇప్పటికైనా హైకోర్టు ఆదేశాలను పాటించాలని అధికారులను కోరారు

# పెంచిన నిత్యవసర సరుకుల ధరలను తగ్గించాలని ప్రకటన

**స్వర్ణ సాగరం బైరెడ్డిపల్లి ఆగస్టు 24:-**

పెంచిన నిత్యవసర సరుకుల ధరలనురాష్ట్రం, కేంద్రప్రభుతవం వెంటనే తగించాలని జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్ రమణప్ప ప్రభుత్వాన్ని ఓ ప్రకటనలో కోరారు. ప్రసుతం రైతులకు, ప్రజలకు పంటలు పండించాలన్న పంటలకు సకాలంలో వర్షాలు పడకపోరావడం తో పంటలు కోల్పోతున్నాం అన్న భయంతో రైతులు అల్లాడుతుంటే మరోపక్క ప్రజలపై బారీగా నిత్యవసర సరకులను పెంచి ప్రజలు సరకులను కొనుక్కో లేనిపరిస్థి తులలో ఉన్నారని కాబట్టి పెంచిన నిత్యావస శసరుకుల తరలను రాష్ట్ర మరియు కేంద్రప్రభుత్వలు వెంటనే తగించాలిని ఆయన కోరారు.

# పేదల భూ సమస్యల పరిష్కారం కోరుతూ ఆర్డీఓ కార్యాలయం ఎదుట బీ కే ఎం యూ ధర్నా






**స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్**

శ్రీకాళహస్తి: పేదలకు ఇంటి స్థలాలు, సాగు భూములు కేటాయించడంతో పాటు భూ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ భారతీయ క్షేత్ర మజ్దూర్ యూనియన్ (బీ కే ఎం యూ) ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి ఆర్డీఓ కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నా విజయవంతమైంది.ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జన మాల గురవయ్య, జిల్లా సంఘం నాయకులు తులసి రాజన్ పాల్గొని ప్రసంగించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమయ్యాయని వారు విమర్శించారు.గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్ల ఇంటి స్థలం, ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తామని ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కోనేరు రంగారావు కమిటీ సిఫార్సుల మేరకు ప్రతి పేద కుటుంబానికి రెండు ఎకరాల సాగు భూమి కేటాయించాలని కోరారు.దళిత, గిరిజన ప్రాంతాల్లో పేదలు నివాస స్థలాలు, సాగు భూములు లేక ఇబ్బందులు పడుతున్నారని, మరోవైపు శ్మశాన వాటికలు ఆక్రమణలకు గురవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని నాయకులు ఆరోపించారు. పేదలు ప్రభుత్వ భూముల్లో సాగు చేసుకుంటున్నా, గుడిసెలు వేసుకున్నా వాటిని తొలగించడం సరికాదన్నారు. పేదలకు అన్ని రకాల ప్రభుత్వ భూములను రెండు ఎకరాల చొప్పున సాగు భూమిగా కేటాయించాలని డిమాండ్ చేశారు.వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మించల శివకుమార్ మాట్లాడుతూ 22ఏ జాబితాలో ఉన్న పేదల భూములకు ఒరిజినల్ అడంగల్, వన్‌బీ రికార్డులు అందించి ప్రభుత్వ సహాయం కల్పించాలని కోరారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యథావిధిగా కొనసాగించాలని, వి.బి. రామ్‌జీ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.శ్రీకాళహస్తి రూరల్ మండలంలోని ముళ్లపూడి ఎస్టీ కాలనీ, ఈదులకుంట ఎల్ఐసీ కాలనీల్లోని శ్మశాన వాటికల భూములను సర్వే చేసి, సరిహద్దులు గుర్తించి, మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ఈదులకుంట ఎల్ఐసీ కాలనీలో ఇళ్లలో పాచిపని చేసే కార్మికులకు ఇంటి స్థలాలు కేటాయించాలని సంఘం జిల్లా నాయకులు శ్రీనివాసులు డిమాండ్ చేశారు.అనంతరం నాయకులు, వ్యవసాయ కార్మికులు ఆర్డీఓ భాను ప్రకాష్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. నిరుపేదల సమస్యలను పరిశీలించి తక్షణమే పరిష్కరించి న్యాయం చేస్తామని ఆర్డీఓ హామీ ఇచ్చారు.కార్యక్రమంలో ఎం. నరసింహారావు, రాజయ్య, శివ, బత్తెమ్మ, మునెమ్మ, సుబ్బమ్మ, ధనలక్ష్మి, వినాయక ముని తదితరులతో పాటు రేణిగుంట, ఏర్పేడు, తొట్టంబేడు, శ్రీకాళహస్తి టౌన్, రూరల్ ప్రాంతాలకు చెందిన వ్యవసాయ, ఉపాధి కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వీధుల్లో ఆవుల సంచారం ప్రమాదకరం

## - ఎంపీడీఓ దిలీప్ కుమార్ నాయక్

## వెంటనే తరలించండి లేదంటే కఠిన చర్యలు తప్పవు - ఎస్ ఐ పవన్ కుమార్ హెచ్చరికలు

## నిబంధనలు ఉల్లంగిస్తే గోశాలలకు తరలింపు





**స్వర్ణసాగరం కోట (ఆగస్టు 24)**

గత కొంతకాలంగా కోట పంచాయతీ పుర వీధుల్లో సంచరిస్తున్న ఆవుల వలన స్థానిక ప్రజలు, వాహనదారులు, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్న సంగతి తెలిసిందే రాత్రి వేళల్లో ప్రధాన రహదారులపై ఆవులు సేద తీరడంతో రోడ్డుకు అడ్డంగా ఉండడం వలన వాహనదారులు ప్రమాదాల బారిన పడే అవకాశం మరింత ఉందని దానికి ఉదాహరణ ఇటీవల జరిగిన ప్రమాదమే దానికి నిదర్శనం ఈ సమస్య పరిష్కారం పై ఎంపీడీఓ దిలీప్ కుమార్ నాయక్,సబ్ ఇన్స్పెక్టర్ పవన్ కుమార్ స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఆవుల యజమానుల పై కఠిన చర్యలు తీసుకునేలా గత మూడు, నాలుగు రోజులుగా సమస్యపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, వీధుల్లో స్వేచ్ఛగా తిరుగుతున్న 70కి పైగా ఆవులను బందించి బందిల దొడ్డి ఏర్పాటు చేసి అక్కడికి తరలించారు. అక్కడ పశువులకు అవసరమైన మేత, తాగునీటి సౌకర్యాలను ఏర్పాటు చేసారు కాగా సోమవారం కోట గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఆవుల యజమానులను అధికారులు హెచ్చరించారు. బాధ్యత రాహిత్యంగా పశువులను రోడ్లపైకి వదిలేస్తే మునుముందు కఠినంగా చర్యలు ఉంటాయని మొదటి తప్పు కింద ప్రతి ఆవుకు రూ. 1,000 జరిమానా విధిస్తున్నామని చెల్లించి రసీదు పొందాలని ఎంపీడీఓ తెలిపారు. సాయంత్రంలోగా జరిమానా చెల్లించి తమ పశువులను తీసుకెళ్లాలని లేకుంటే సమీపంలోని గోశాలలకు తరలిస్తామని స్పష్టం చేశారు. మళ్లీ ఇలాంటివి పునరావృతమైతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ పవన్ కుమార్ స్పష్టం చేశారు. ఆవులను తమ ఇళ్ల వద్దనే జాగ్రత్తగా మేపుకోవాలని మండల పరిధిలోని అన్ని గ్రామాల రైతులకు అధికారుల సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు జలీల్ అహ్మద్, ఎంపీటీసీలు దారా సురేష్, శంషుద్దీన్, మైనార్టీ నాయకులు నౌషద్ బాషా, సోషల్ మీడియా అధ్యక్షులు మధుబాబు పాల్గొన్నారు.

# ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావుని కలిసిన జనసేన నాయకుడు ఎం.మహేష్ స్వేరో

**ఐరాల, స్వర్ణ సాగరం ఆగస్టు 24:**



ఐరాల,చిత్తూరు పార్లమెంట్ సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాద్ రావు ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా ఆదివారం కలిసిన చిత్తూరు జిల్లా జనసేన నాయకులు ఎం.మహేష్ స్వేరో అనంతరం మాట్లాడుతూ చిత్తూరు ఎంపీ దగ్గుమల్ల ప్రసాదరావు తో పూతలపట్టు నియోజకవర్గ పరిధిలోనీ పలు కీలక అంశాలపై,సమస్యలపై సుదీర్ఘంగా చర్చించడం జరిగింది. అలాగే రెండు రోజుల క్రితం పూతలపట్టు నియోజక వర్గం,తవణంపల్లి మండల పరిధిలోని అరగొండ జడ్పీ హైస్కూల్ నందు విద్యార్థులపై సోషల్ సైన్స్ అధ్యాపకుడు సునీల్ కుమార్ కులవివక్ష చూపిన సంఘటన గురించి ఎంపీ దృష్టికి తీసుకురావడం జరిగింది,దీనిపై ఎంపీ తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ ఈ ఘటనకు పాల్పడిన ఆ ఉపాధ్యాయుడు సునీల్ కుమార్ ను సస్పెండ్ చేయడంతో పాటు,శాఖాపరమైన చర్యలు తీసుకోవడానికి చిత్తూరు డిఇఓ మరియు ఆర్జేడీ తదితర విద్యాశాఖ ఉన్నతాధికారులకు తెలియజేస్తానని తెలిపారు. ఇలాంటి వివక్ష పూరిత ఘటనలు తీవ్ర ఆందోళనకు గురిచేస్తాయని,విద్యార్థులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇలాంటి కులవివక్ష పూరిత వాతావరణంలో చూడకూడదని తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా మెరుగైన చర్యలు తీసుకునేలా విద్యాశాఖకు తెలియజేస్తామని తెలిపారు. అతి త్వరలో ఆ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడుతానని హామీ ఇచ్చారని తెలియజేశారు .

# తెలుగు గంగ కాలువలో యువకుడి మృతి,

## రెండు రోజుల గాలింపు అనంతరం లభ్యమైన మృతదేహం,

**స్వర్ణసాగరం- తొట్టంబేడు,**



తెలుగు గంగ కాలువలో గల్లంతైన యువకుడు చైతన్య సాయి (29) మృతదేహం సోమవారం సాయంత్రం లభ్యమైంది. సింగమల సమీపంలో ఆదివారం కాలువలో ప్రమాదవశాత్తు పడిపోయిన అతడి కోసం పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది రెండు రోజులుగా గాలింపు చర్యలు చేపట్టారు. చివరకు ఎస్ఎస్ క్రషర్స్, తంగేళ్లపాలెం సమీపంలో మృతదేహాన్ని గుర్తించి వెలికితీశారు.శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన గోవర్ధన్ నాయుడు, లతమ్మ దంపతుల కుమారుడైన చైతన్య సాయి పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థలో కలెక్షన్ ఏజెంట్‌గా పనిచేస్తున్నాడు. ఆదివారం విధుల నిమిత్తం సింగమల వైపు వెళ్తుండగా ప్రమాదవశాత్తు తెలుగు గంగ కాలువలో పడిపోయి గల్లంతయ్యాడు. స్థానికులు ఇచ్చిన సమాచారంతో తొట్టం బేడు ఎస్సై బాలకృష్ణ ఆధ్వర్యంలో పోలీసులు, ఫైర్ సిబ్బంది గాలింపు చేపట్టా రు.సోమవారం సాయంత్రం తంగేళ్లపాలెం సమీపంలో కాలువలో చైతన్య సాయి మృతదేహం లభ్యమైంది. పోలీసులు మృతదేహాన్ని వెలికితీసి పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాళహస్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.చేతికి ఎదిగిన కొడుకు దూరమై..చైతన్య సాయి చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయాడు. తల్లి లతమ్మ కష్టపడి కుమారుడిని పెంచి పెద్ద చేసింది. చేతికి ఎదిగిన కుమారుడు అకస్మాత్తుగా మృతి చెందడంతో ఆమె కన్నీరుమున్నీరుగా విలపించింది. కుమారుడి మృతదేహాన్ని చూసి తల్లి రోదించిన తీరు అక్కడున్న వారిని కంటతడి పెట్టించింది. కుటుంబ సభ్యులు, బంధువుల రోదనతో పరిసరాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి.

swarna sagaram_Swarna sagaram.qxd 8/25/2026 6:05 AM Page 3



# శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారానికి జనసేన కృషి: దండి నరేంద్ర

స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్

శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి జనసేన పార్టీ కట్టుబడి ఉందని, ఈ దిశగా నిరంతరం కృషి చేస్తామని జనసేన నాయకులు దండి నరేంద్ర స్పష్టం చేశారు. ప్రజా సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటికి సత్వర పరిష్కారం లభించే వరకు పోరాడతామని ఆయన పునరుద్ఘాటించారు. ఈ క్రమంలో, ఆర్డీఓ , భానుప్రకాష్ రెడ్డి కలిసి పలు కీలక ప్రజా సమస్యలపై వినతిపత్రం సమర్పించారు.ఆర్డీఓ , భానుప్రకాష్ రెడ్డి సమస్యలను సానుకూలంగా విన్నారని, ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని దండి నరేంద్ర తెలిపారు. యువ, చురుకైన ప్రజాసేవకుడిగా ఆర్డీఓ స్పందన అభినందనీయమని, ఆయన హామీ ఇచ్చిన మేరకు సమస్యలకు త్వరితగతిన పరిష్కారం లభిస్తుందని ఆశిస్తున్నామని నరేంద్ర పేర్కొన్నారు.

**ప్రధానంగా చర్చించిన సమస్యలు:**

**రేణిగుంట--కడప జాతీయ రహదారి । బాలపల్లి గ్రామస్తుల పరిహారం:**

బాలపల్లి గ్రామస్తులకు రావాల్సిన పరిహారంపై ఆర్డీఓ ఈ నెలాఖరులోగా పరిష్కరించేలా ప్రాధాన్యతతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అలాగే, అగ్నిప్రమాదంలో అసలు పత్రాలు దెబ్బతిన్న కుటుంబాలకు డూప్లికేట్ పట్టా సమస్య, బాధితుడు రాజాకు సంబంధించిన ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ సమస్యలను కూడా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సమస్యలు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్నాయని, వాటి పరిష్కారం కోసం జనసేన పార్టీ కృషి చేస్తుందని దండి నరేంద్ర తెలిపారు.



**కమ్మకొత్తూరు హరిజనవాడ । శ్మశాన వాటిక సమస్య:** దాదాపు 80 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న కమ్మకొత్తూరు హరిజనవాడ శ్మశాన వాటిక సమస్యను అత్యంత ప్రాధాన్యతతో పరిష్కరిస్తామని ఆర్డీఓ హామీ ఇచ్చారు. వారంలోగా క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యను పరిశీలిస్తామని ఆయన చెప్పినట్లు దండి నరేంద్ర వెల్లడించారు. ఈ సమస్య పరిష్కారం ఆ ప్రాంత ప్రజలకు ఎంతో ఉపశమనం కలిగిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

**గాజులమండ్యం । గోవర్ధన్‌కు ఇంటి పొజెషన్ లెటర్:** గాజులమండ్యం వాసి, జనసేన నాయకులు గోవర్ధన్‌కు సంబంధించిన ఇంటి పొజెషన్ లెటర్ అంశాన్ని సంబంధిత అధికారులతో చర్చించి, త్వరితగతిన అందేలా చర్యలు తీసుకుంటామని ఆర్డీఓ హామీ ఇచ్చారు. ఈ సమస్య పరిష్కారం గోవర్ధన్‌కు న్యాయం చేస్తుందని దండి నరేంద్ర అన్నారు.

"ప్రజల సమస్యలు మా దృష్టికి వచ్చిన ప్రతి సందర్భంలో వాటికి పరిష్కారం లభించే వరకు సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తూ ముందుకు సాగుతాం. ప్రజా సమస్యల పరిష్కారమే జనసేన లక్ష్యం" అని దండి నరేంద్ర ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట మండల అధ్యక్షులు చిన్నతోటి నాగరాజు, జనసేన నాయకులు లక్ష్మణ్, ప్రేమ్, ఈశ్వర్, సుబ్రహ్మణ్యం, రమేష్ తదితరులు పాల్గొన్నారు. జనసేన పార్టీ ప్రజల పక్షాన నిలబడి, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తుందని దండి నరేంద్ర పునరుద్ఘాటించారు.

# 13వ వార్డులో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

## కార్డులు అందుకుని హర్షం వ్యక్తం చేసిన ప్రజలు

స్వర్ణ సాగరం ఆగస్టు 24

డోర్నకల్ మున్సిపల్ కేంద్రంలోని 13వ వార్డులో డీలర్ మురళి యాదవ్, షాప్ నంబర్ 12 వద్ద స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొండేటి హరినాథ్ బాబు 13వ వార్డు కౌన్సిలర్ యల్లావుల సువర్ణ హరికృష్ణ చేతుల మీదుగా అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. కార్డులు అందుకున్న మహిళలు, ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమానికి 11వ వార్డు కౌన్సిలర్ కేశబోయిన సంధ్య, 12వ వార్డు కౌన్సిలర్ బడేటి రామకోటేష్ పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.13వ వార్డు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు యల్లబోయిన యాకేష్, దాసరి నాని యాదవ్, జమాల్ పాషా,ఎరువ పవన్ కుమార్, తెలమేకుల సుధాకర్, తరాల యాకేష్, ఎల్లబోయిన సుధాకర్ యల్లావుల శివ గణేష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



**భారీగా పాల్గొన్న ప్రజలు ..** 13వ వార్డుకు చెందిన ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో కార్యక్రమానికి హాజరై స్మార్ట్ రేషన్ కార్డులను స్వీకరించారు. కొత్త రేషన్ కార్డులు తమ కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందేందుకు ఉపయోగపడతాయని లబ్ధిదారులు ఆశాభావం వ్యక్తం చేశారు.కౌన్సిలర్ యల్లావుల సువర్ణ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన పేద కుటుంబాలకు నూతన రేషన్ కార్డుల పంపిణీ చేపట్టడం సంతోషకరమైన విషయమన్నారు. కొత్త రేషన్ కార్డులతో పాటు లబ్ధిదారులకు సన్న బియ్యం అందించడం పేద కుటుంబాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వం త్వరలోనే ఒంటరి మహిళలు, వితంతువులు, వికలాంగులకు పెన్షన్లు అందించేందుకు చర్యలు తీసుకోబోతుందని పేర్కొన్నారు. పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం పనిచేస్తోందని ఆమె కొనియాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ద్వారా అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వ సేవలు మరింత సులభంగా అందే అవకాశం ఉందన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు చేరాలని కౌన్సిలర్ సువర్ణ ఆకాంక్షించారు.

# భక్తిసాగరంలో శ్రీ వెంకయ్య స్వామి ఆరాధనోత్సవాలు

## – ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన స్వామి

మనుబోలు, స్వర్ణ సాగరం :



మనుబోలు మండల పరిధిలోని చెర్లోపల్లి రైల్వే గేట్ సమీపాన వెలసి ఉన్న శ్రీ భగవాన్ వెంకయ్య స్వామి వారి ఆరాధన మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ పవిత్ర వేడుకను పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.ఆరాధన మహోత్సవం సందర్భంగా ఉదయం స్వామివారికి పంచామృతాలు, సుగంధ ద్రవ్యాలతో ఘనంగా అభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామివారికి నూతన పట్టు వస్త్రాలను సమర్పించి, విశేషంగా అలంకరించారు. అలంకారంలో భక్తులకు స్వామివారు దివ్య రూపంలో దర్శనమిచ్చారు.మధ్యాహ్నం నిర్వహించిన కలిశాభిషేకంలో మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. "ఓం నారా యణా.. ఆదినారాయణ" అంటూ భక్తి ప్రపత్తులతో నామస్మరణ చేస్తూ ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ఆలయ ప్రాంగణం శివనామ స్మరణతో మార్మోగింది. వేడుకలకు ముంగర విజయభాస్కర్ రెడ్డి, విజయమ్మ దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించి ప్రత్యేక పూజలు జరిపించారు. అలాగే గుండుబోయిన వెంకయ్య యాదవ్ ఈ కార్యక్రమ నిర్వహణకు తమ సహకారాన్ని అందించారు. ఆలయ ప్రధాన అర్చకులు గంధళ్ల శ్రీనివాసులు శాస్త్రోక్తంగా విశేష పూజలు నిర్వహించి, విచ్చేసిన భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందజేశారు.భక్తులు స్వామివారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు.

## వెంకయ్య స్వామి ఆరాధనోత్సవాల్లో సీఐటియు ఆధ్వర్యంలో అన్నదానం, మజ్జిగ చలివేంద్రం ఘనంగా ప్రారంభించిన సీఐటీయు రాష్ట్ర ఉపాధ్యక్షులు కే. అజయ్ కుమార్

వెంకటాచలం, సర్వసాగరం:



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన గొలగమూడి వెంకయ్య స్వామి ఆరాధనోత్సవాల సందర్భంగా వెంకటాచలం మండలం గొలగమూడి రోడ్డు కూడలిలో సీఐటీయు వెంకటాచల మండల కమిటీ ఆధ్వర్యంలో మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం, మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సేవా కార్యక్రమాలను సీఐటీయు రాష్ట్ర ఉపాధ్యక్షులు కె .అజయ్ కుమార్ ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా సీఐటీయు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు, అన్నదానాలు, చలివేంద్రాలు, వైద్య శిబిరాలు వంటి పలు సేవా కార్యక్రమాలు నిర్ణయించినట్లు తెలిపారు. ఇందులో భాగంగానే వెంకయ్య స్వామి ఆరాధనకు సుదూర ప్రాంతాల నుంచి విచ్చేస్తున్న అనేకమంది కార్మికులు, కష్టజీవులు, భక్తుల కోసం ఇక్కడ అన్నదానం, మజ్జిగ మంచినీటి చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి వారి ఆకలి, దప్పికలను తీర్చడం అభినందనీయమ న్నారు.ఇటువంటి విశేష సందర్భాల్లో భక్తులకు అవసరమైన సౌకర్యాలను కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై కూడా ఎంతైనా ఉందని ఆయన గుర్తుచేశారు. సీఐటీయూకు చెందిన కష్టజీవులు, ఆటో కార్మికులు, వివిధ ప్రజా సంఘాల కార్యకర్తలు కలిసి ఈ సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేయడం అభినందనీయమని కొనియాడారు. కార్మికులందరూ, ప్రజలు ఐక్యతతో మతసామరస్యంతో మెలగాలని ఆయన పిలుపునిచ్చారు.కార్యక్రమంలో సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల శ్రీనివాసులు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఓడూరి వెంకట కృష్ణయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి తలారి దేవదానం, సీఐటీయు మండల కార్యదర్శి జి. ఇరగాలయ్య, జానపద కళాకారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మతాటి వెంకయ్య, ముంగర వెంకట శేషయ్య, సిరాజ్, వెంకటేశ్వర్లు, ఆటో కార్మిక సంఘం నాయకుడు రవిచంద్ర పలువురు ఆటో కార్మికులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కొత్త కండ్రిగలో ఇంటింటికీ టీడీపీ,

## కొండవరవ కాలువ ముంపు సమస్యపై గ్రామస్థుల ఆవేదన,

స్వర్ణసాగరం- తొట్టంబేడు,



తిరుపతి పార్లమెంట్ పరిధిలోని శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలం చిట్టత్తూరు పంచాయతీ కొత్త కండ్రిగ గ్రామంలో 'ఇంటింటికీ తెలుగు దేశం' కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. టీడీపీ మండల అధ్యక్షుడు రావెళ్ల మునిరాజు నాయుడు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గాలి మురళి నాయుడు పాల్గొన్నారు.ఈ సందర్భంగా టీడీపీ నాయకులు గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వ పథకాల ద్వారా ప్రజలకు అందుతున్న ప్రయోజనాలను తెలియజేస్తూ.. గ్రామస్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.కాలువ నీటితో ముంపు కొత్త కండ్రిగ గ్రామస్థులు తమ ప్రధాన సమస్యను టీడీపీ నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. కొండవరవ కాలువ నీరు గ్రామంలోకి ప్రవేశిస్తుండటంతో వర్షాకాలంలో గ్రామం మొత్తం నీటమునిగే పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఇళ్లలోకి నీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదురొ ్కంటున్నారని తెలిపారు.గ్రామస్థుల సమస్యను శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, కాలువ ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు కృషి చేస్తామని టీడీపీ నాయకులు హామీ ఇచ్చారు.టీడీపీ నాయకులు పాలూరు వేణురెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు చింతపట్ల భాస్కర్ నాయుడు, మండల సింగిల్ విండో అధ్యక్షుడు భాస్కర్ ముదిరాజ్, మునిచంద్రారెడ్డి, బాబురెడ్డి, బాలాజీరెడ్డి, చుట్టు రమేష్, ప్రతాప్, సురేష్, శ్రీనివాసులురెడ్డి తదితరులు, పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# హోం మంత్రి అనితకు ఘన వీడ్కోలు పలికిన పోలీస్ యంత్రాంగం

రేణిగుంట స్వర్ణ సాగరం ఆగస్టు 24



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన అమరావతి ఛాంపియన్‌షిప్ కార్యక్రమాన్ని ముగించుకుని రేణిగుంట రైల్వే స్టేషన్ నుండి విజయవాడకు బయలుదేరిన ఏపీ హోం మంత్రి వంగలపూడి అనిత. పోలీసుల కట్టుదిట్టమైన బందోబస్తు. అమరావతి ఛాంపియన్‌షిప్ రాష్ట్రస్థాయి పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం తిరుగు ప్రయాణమైన ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి వంగలపూడి అనిత సోమవారం తిరుపతి నుంచి రోడ్డు మార్గంలో రేణిగుంటకు చేరుకున్నారు. అనంతరం రేణిగుంట రైల్వే జంక్షన్ నుంచి విజయవాడకు రైలు ద్వారా బయలుదేరారు. ఈ సందర్భంగా ఉమ్మడి చిత్తూరు జిల్లా అదనపు ఎస్పీ రవి మనోహర్‌చారి, రేణిగుంట డీఎస్పీ శ్రీనివాసరావు, రైల్వే డీఎస్పీ శ్రీనివాసాచారి హోం మంత్రి అనితకు స్వాగతం పలికారు. రైలు ప్రయాణం నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించి, ఆమెకు సాదర వీడ్కోలు అందించారు.

# మహిళ పై హత్యప్రయత్నం చేసిన కేసులో వ్యక్తిని మెజిస్ట్రేట్ ఆదేశాల మేరకు రిమాండ్ కు తరలింపు

బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.ఆగస్టు 24



బంగారుపాళ్యం మండల పరిధిలోని నలగాంపల్లి గ్రామానికి చెందిన ఓ మహిళను హత్యప్రయత్నం ప్రయత్నించిన కేసులో అదే గ్రామానికి చెందిన శీనయ్య కుమారుడు వెంకటరమణ పై ఈ నెల 21 న హత్యప్రయత్నం కేసు నమోదు కావడం తో వెంకటరమణ చిత్తూరు కోర్టు నందు సోమవారం సెరండకావడం తో మేజిస్ట్రేట్ వెంకటరమణ కు రిమాండు విధించడంతో బంగారుపాళ్యం అర్బన్ పోలీస్ స్టేషన్ సీఐ కత్తి శ్రీనివాసులు ఆదేశాలు మేరకు జిల్లా కారాగారానికి తరలించడం జరిగిందని సీఐ తెలిపారు అలాగే ఎవరైనా మహిళలు, వృద్దులు చిన్న పిల్లలు పైన ఎటువంటి అ సాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

# తొట్టంబేడులో పోలింగ్ కేంద్రాల ముసాయిదా,

స్వర్ణసాగరం- తొట్టంబేడు,

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు తొట్టంబేడు మండలంలోని 27 గ్రామ పంచాయతీలకు సంబంధించిన పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితాను అధికారులు ఆదివారం (ఆగస్టు 23) ప్రచురించారు. గ్రామ పంచాయతీ స్థాయిలో పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయిలో ఎంపీడీఓ కార్యాలయం ద్వారా జాబితాను ప్రజల పరిశీలనకు అందుబాటులో ఉంచారు.ఆయా గ్రామ పంచాయతీల్లోని సచివాలయం, గ్రంథాలయం, పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన పాఠశాలల వద్ద, అలాగే మండల పరిషత్ కార్యాలయ నోటీసు బోర్డుపై ముసాయిదా జాబితాను ప్రదర్శించారు. ప్రజలు జాబితాను పరిశీలించి తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాలకు సంబంధించి ఏవైనా అభ్యంతరాలు, సూచనలు ఉంటే ఈ నెల 26వ తేదీలోపు అర్జీ రూపంలో సమర్పించాలని ఎంపీడీఓ పి. సురేంద్రనాథ్ తెలిపారు.నిర్ణీత గడువులోగా అందిన అభ్యంతరాలు, సూచనలను పరిశీలించి ఎన్నికల సంఘం నిబంధనల మేరకు తదుపరి చర్యలు చేపడతామని ఆయన పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# హోంమంత్రిని కలిసిన జనసేన యువ నాయకుడు మిథున్ శాలీ

రేణిగుంట స్వర్ణ సాగరం ఆగస్టు 24



హోం మంత్రి అనిత విజయవాడకు తిరుగు పయనంలో రేణిగుంట రైల్వే జంక్షన్ కి చేరిన వేల వీడ్కోలు పలుకుటకు శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన పార్టీ యువనా యకుడు మిథున్ శాలీ కలిసి సత్కరించి, ఘన వీడ్కోలు పలికారు. హోం మంత్రి అనిత ని కలవడం ఎంతో గౌరవంగా భావిస్తున్నట్టు శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన పార్టీ యువనాయకుడు మిథున్ శాలీ తెలిపారు. పదవులు కంటే ప్రజా సేవే ప్రధానమనే భావనతో ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా జనసేన ఆశయాలను ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లే సంకల్పంతో తన భేటి అయినట్టు మిథున్ శాలీ తెలిపారు.

# నుకరాజు ఆత్మహత్య ఘటనపై సమగ్ర విచారణ జరపాలి

### -జిల్లా బీజేపీ పార్టీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ కాళ వల్లి ప్రసాద్

### వాకాడు తహశీల్దార్ సయ్యద్ ఇక్బాల్ కు, ఎస్ ఐ నిఖిల్ బాబుకు వినతిపత్రం అందచేత

స్వర్ణసాగరం వాకాడు






తిరుపతి జిల్లా వాకాడు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో జిల్లా బీజేపీ పార్టీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ కాళ వల్లి ప్రసాద్,ఓబీసి మోర్చా అధ్యక్షుడు ఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో పార్టీ ఆదేశాల మేరకు తహశీల్దార్ సయ్యద్ ఇక్బాల్, ఎస్ ఐ నిఖిల్ బాబుకు కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వల్లి ప్రసాద్ మాట్లాడుతూ కాకినాడలో చోటుచేసుకున్న నుకరాజు ఆత్మహత్య ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నుకరాజు కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని, ఈ సంఘటనకు పాల్పడిన వారితో పాటు వారికి సహకరించిన వ్యక్తులపై కూడా విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరుతున్నట్లు అలాగే అంతర్జాతీయ పాఠశాలలో రైఫిల్ షూటింగ్ శిక్షకుడుగా పనిచేస్తున్న సాదిక్ ఖాన్‌కు సంబంధించిన అంశాలపై కూడా సమగ్ర దర్యాప్తు జరిపించాలని ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా పోలీసు శాఖ, ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు.బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని తెలిపారు.

# భయపెడుతున్న విద్యా సంక్షోభం

భారత్‌లో మునుపెన్నడూ లేని విధంగా అత్యధిక సంఖ్యలో యువత డిగ్రీ పట్టాలతో కళాశాలల నుంచి బయటకు వస్తున్నారు. అయితే ఆ చేతికి అందుతున్న సర్టిఫికెట్‌లు మార్కెట్‌లో వారికి ఉద్యోగాలు లభించడం లేదని తేలింది. కేంద్ర ప్రభుత్వానికి వ్యూహాత్మక, టెక్నికల్ సలహాలను అందించే అత్యున్నత థింక్ ట్యాంక్ నీతి ఆయోగ్ విడుదల చేసిన తాజా నివేదిక దేశంలోని విద్యారంగంలో ఉన్న ఒక భయానక సత్యాన్ని, విద్యా సంక్షోభాన్ని కళ్లకు కట్టినట్టు చూపించింది. నీతి ఆయోగ్ ప్రచురించిన రీఇమేజింగ్ స్కిల్లింగ్ ఫర్ వికసిత్ భారత్ ఏ2047 అనే పత్రం భారత్‌లో విద్యావిధానానికి, ఉద్యోగ మార్కెట్ డిమాండ్లకు మధ్య ఉన్న అగాధాన్ని బయటపెట్టింది. ఆర్థిక సర్వే 2024-25 గణాంకాలను ఉటంకిస్తూ ఈ నివేదిక వెల్లడించిన అత్యంత ఆందోళనకరమైన విషయం ఏంటంటే, భారత్‌లో కేవలం 8.25 శాతం మంది గ్రాడ్యుయేట్లు మాత్రమే తాము అభ్యసించిన చదువులకు, అర్హతలకు తగిన ఉద్యోగాల్లో స్థిరపడుతున్నారు. అంటే మిగిలిన 91.75 శాతం మంది గ్రాడ్యుయేట్‌లు తాము చదివిన చదువుకు ఎటువంటి సంబంధం లేని పనుల్లో లేదా తక్కువ వేతనాల ఉద్యోగాల్లో కాలం వెళ్లదీస్తున్నారు. లేదా అసలు ఉద్యోగమే లేకుండా నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారు. ఇది కేవలం నిరుద్యోగ సమస్య మాత్రమే కాదు, విద్యార్థుల చదువులకు, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలనకు మధ్య ఏర్పడిన లోతైన అగాధం. ఈ సంక్షోభం ఎందుకు ఏర్పడింది, లక్షలాది మంది యువత జీవితాలు డిగ్రీలు ఉన్న ఎందుకు ఏర్పడింది? లక్షలాది మంది యువత జీవితాలు డిగ్రీలు ఉన్నా ఎందుకు నిరర్థకంగా మారుతున్నాయో నివేదిక చెప్పింది. ఈ నివేదికలోని అంశాలు సంచలనం సృష్టిస్తున్నాయి. యువత తమ అమూల్యమైన సమయాన్ని, తల్లిదండ్రుల కష్టార్జితాన్ని ఖర్చు చేసి డిగ్రీలు పొందుతున్నప్పటికీ, ఉద్యోగ మార్కెట్‌కు అవసరమైన కనీస నైపుణ్యాలు వారిలో ఉండం లేదనే వాస్తవాన్ని ఈ నివేదిక నిరూపించింది. ఇది కేవలం ఒక విధానపరమైన పత్రం కాదు. భారత్‌లోని విద్యావ్యవస్థ మూలాలను ప్రశ్నించే ఒక తీవ్రమైన హెచ్చరిక మన విద్యా సంస్కరణలు తక్షణమే దిద్దుబాటు చర్యలు చేపట్టకపోతే దేశ ఆర్థిక పురోగతి దెబ్బతినే ప్రమాదం ఉంది. భారత్‌లో ఉన్నత విద్య కోసం విపరీతంగా ఖర్చు చేసిన, సంవత్సరాల తరబడి శ్రమించి పట్టాలు పొందుతున్న యువత సంఖ్య నానాటికీ పెరుగుతోంది. కానీ, ఈ డిగ్రీల వల్ల వారికి మంచి కెరీర్ లభించడం లేదు. భారత్‌లో ఉన్నత, టెక్నికల్ విద్యావ్యవస్థలో విద్యార్థులకు బోధించే పాఠ్యాంశాలకు, శ్రామిక మార్కెట్ ఆశించే నైపుణ్యాలకు మధ్య ఉన్న పెద్ద లోపం స్పష్టంగా కనిపిస్తోందని నీతి ఆయోగ్ గుర్తించింది. అనేక విద్యాసంస్థల్లో ఇప్పటికే కాలం చెల్లిన సిలబస్ బోధిస్తున్నారు. పరిశ్రమల అవసరాలు వేగంగా మారుతున్నప్పటికీ, ఆ మార్పులకు అనుగుణంగా సిలబస్ మారడం లేదు. దీని వల్ల విద్యార్థులు సాధించే డిగ్రీలు, డిప్లొమాలు, సర్టిఫికెట్లు వారి నైపుణ్యాలను ప్రతిబింబించలేకపోతున్నాయి.




వారికి ఉపాధి కల్పించలేకపోతున్నాయి. ప్రస్తుత విద్యావ్యవస్థ కేవలం మార్కులు, పరీక్షల ఫలితాల ఆధారంగానే విజయాన్ని అంచనా వేస్తోంది. నిజమైన ఉపాధి సామర్థ్యాన్ని పెంచడం లేదు. డిగ్రీ పూర్తి చేసిన ఒక యువకుడు లేదా యువతి సమాంలోకి అడుగుపెట్టినప్పుడు , తాము సాధించిన చదువు మార్కెట్ అవసరాలకు ఎంతమాత్రం సరిపోవడం లేదని గ్రహిస్తున్నారు. ఈ పరిస్థితి గ్రాడ్యుయేట్లో నిరాశను పెంచుతోంది. భారత్‌లో సాధారణ సంప్రదాయ డిగ్రీల వైపు విద్యార్థులు విపరీతంగా ఆసక్తి చూపడం ఈ సమస్యను మరింత తీవ్రతరం చేస్తోంది. దేశంలోని ఉన్నత విద్యావ్యవస్థలోని గణాంకాలను పరిశీలిస్తే ఈ విషయం స్పష్టమవుతోంది. దే?శంలో అండర్ గ్యాడ్యుయేట్ కోర్సుల్లో చేసిన మొత్తం విద్యార్థుల సంఖ్య 3.4 కోట్లు. ఇందులో కేవలం బ్యాచిలర్ ఆఫ్ ఆర్ట్స్ కోర్సుల్లోనే ఏకంగా 1.13 కోట్ల మంది చేరారు. ఇక బీఏ, బీఎస్సీ, బీకాం కోర్సులను కలిపి చూస్తే 2 కోట్లకు దాటిపోతుందీ సంఖ్య. భారత్‌లో ఉన్నత విద్యా వ్యవస్థ ప్రస్తుతం ఒక భారీ ఫ్యాక్టరీలా మారింది. ఇది ఏటా లక్షలాది మంది గ్రాడ్యుయేట్లను ఉత్పత్తి చేస్తోంది. కానీ వారిలో ఎంతమంది ఉద్యోగానికి సిద్ధంగా ఉన్నారనే ప్రశ్న వచ్చినప్పుడు సమాధానం దొరకడం లేదు. దీనికి జనరిక్ డిగ్రీ వ్యవస్థే కారణం. ఈ సంప్రదాయ కోర్సులు విద్యార్థుల్లో జ్ఞాపకశక్తిని పరీక్షిస్తాయే తప్ప వారిలో విశ్లేషణాత్మక ఆలోచనను, సమస్యల పరిష్కార సామర్థ్యాన్ని పెంచవు. ఈ కారణంగానే చాలా కంపెనీలు డిగ్రీలు ఉన్నప్పటికీ కొత్త గ్రాడ్యుయేట్‌లకు మళ్లీ మొదటి నుంచి శిక్షణ ఇవ్వాల్సి వస్తోంది. కనీసం ఈమెయిల్ రాయడం, ఎక్సెల్ షీట్ల తయారీ, టైపింగ్, లాంటి ప్రాథమిక నైపుణ్యాలు కూడా సంప్రదాయ బీఏ, బీఎస్సీ, కోర్సుల్లో నేర్పించడం లేదు. ఇది యువకులకు శాపంగా మారుతోంది. కార్పొరేట్ రంగానికి, ఆధునిక పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు సంప్రదాయ చదువుల ద్వారా లభించపోవడంతో , దేశంలోని కోట్లాది మంది యువతకు ప్రభుత్వం ఉద్యోగాలే ఏకైక ఆశ్రయంగా మారుతున్నాయి. ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు సాధించాలంటే కావాల్సిన నైపుణ్యాలు లేకపోవడం, ఉద్యోగ భద్రత కోసం ప్రభుత్వ కొలువుల వైపు పరుగులు పెడుతున్నారు. నీటి ఆయోగ్ తన నివేదికలో కేవలం సిలబస్‌లోని లోపాలను మాత్రమే కాకుండా కళాశాలల నిర్వహణలోని అనేక ఇతర లోపాలను కూడా ఎండగట్టింది. ముఖ్యంగా ఉన్నత విద్యాసంస్థల్లో కరికులం దాటి విద్యార్థులకు లభించాల్సిన కనీస ఉపాధి మద్దతు కొరవడిందని పేర్కొంది.విద్యాసంస్థల్లోని విద్యార్థులు కనీసం ప్రొఫెషనల్ రెజ్యూమ్ ఎలా రాయాలి, మాక్ ఇంటర్వ్యూలు ఎలా నిర్వహించాలి, ఉద్యోగాల కోసం ఎలా శోధించాలనే విషయాలపై ఎటువంటి అవగాహన ఉండటం లేదు. దీని వల్ల విద్యార్థులు నేరుగా జాబ్ మార్కెట్‌లోకి వచ్చినప్పుడు ప్రతిభ ప్రదర్శించలేకపోతున్నారుఅధ్యాపకులు సరికొత్త టెక్నాలజీ, సబ్జెక్ట్ బోధిస్తున్నప్పటికీ  వారికి పరిశ్రమల అవసరాలపై కనీస అవగాహన ఉండటం లేదు. తగిన మౌలిక సదుపాయాలు, ల్యాబ్ సౌకర్యాలు లేకపోవడం వల్ల విద్యార్థులు కేవలం పుస్తక పరిజ్ఞానానికే పరిమితమవుతున్నారు. ఈ లోపాలు దేశంలో ఒక విషవలయాన్ని సృష్టిస్తున్నాయి. పరిశ్రమల యాజమాన్యాలు అనుభవం ఉన్న అభ్యర్థును కోరుకుంటాయి. కానీ కొత్త పట్టాలు పొందిన గ్రాడ్యుయేట్‌లకు ఎలాంటి ప్రాక్టికల్ అనుభవం ఉండటం లేదు. కళాశాలలు పరిశ్రమలతో అనుసంధానం కాకపోవడం వల్ల విద్యార్థులకు ఆ అనుభవాన్ని కల్పించలేకపోతున్నాయి.

# ఇప్పటికీ అంతే కొత్త పాళీ!

తాపీ ధర్మారావు తన జీవితంలో ఒక మూడేళ్ళపాటు ఒక్క ముక్క రాయలేదు. ఆ కాలం గురించి ఆయన ఇలా రాసారు: "...పూర్వపు రీతినే వ్రాసివేద్దామంటే, నా హృదయంలో కలిగిన మార్పు దానికి ఒప్పుకునేది కాదు. అందుచేత మౌనం కలిగింది నా కలానికి. దీనివల్ల స్నేహితులయిన పత్రికా సంపాదకులకి నాపై కోపం కూడా కలిగింది ఏమి చేయను? నాపై నాకే కోపం కలిగినపుడు ఇతరులకి కలగదా!..."

1933 నుంచి 1936 మధ్య ఆ మూడేళ్ళ కాలంలోనూ చేసినదేమిటో కూడా ఆయన రాసుకున్నారు: "మూడు సంవత్సరాలు--వెయ్యిరోజులు--దాటిపోయాయి. ఒక్క ముక్క అయినా వ్రాయలేదు... ప్రచురించడం అంతకన్నా లేదు. నిజమే, కాని, చదివినది మాత్రం చాలా ఉంది. దగ్గరదగ్గర 40, 50 వేల పేజీల సారస్వతం చదవగలిగాను. సారస్వతం అంటే ఎలాంటి సారస్వతం? ...దేశదేశాలలోనూ, ఖండఖండాలలోనూ ప్రఖ్యాతి పొందిన గ్రంథాలు. వందలకొద్ది ఇతర భాషలలోకి తర్జుమా అయిన గ్రంథాలు, అన్ని జాతులవాళ్ళ పొగడ్తల్నీ, లక్షలకొద్దీ బహుమానాన్నీ పొందిన గ్రంథాలు. ప్రపంచంలోని జనులనీ, వాళ్ళ అభిప్రాయాలనీ ఒక్కసారి మార్చివేసిన గ్రంథాలు. రషియా, జర్మనీ, నార్వే, స్వీడను, ఫ్రాన్సు, ఇంగ్లండు, అమెరికా... ఈ దేశాలలో మిక్కిలి ఉత్తమమైన గ్రంథాలు. ఈ గ్రంథాలు కరువుదీర చదివాను. నా స్వభావాన్నిబట్టి చదివిన వాటిని గురించి విమర్శించుకున్నాను. ఆలోచించుకున్నాను. తరువాత ఆయా దేశాల్లో ఆ గ్రంథాలను గురించి విమర్శనలు చూశాను. నోబెల్ మొదలైన గొప్ప గొప్ప బహుమానాలు ఈ గ్రంథాలకెందుకిచ్చారో తెలుసుకున్నాను. దీని అంతటివల్ల నా అభిప్రాయాలు చాలా ఎక్కువగా మారిపోయాయి. మారక తప్పదు ఆ గ్రంథాలని చూచిన తర్వాత." ఈ మాటలన్నీ తాపీ ధర్మారావు పుస్తకం 'కొత్తపాళీ'లోని తొలి పేరాలు. రాయకుండా గడిపిన మూడేళ్ళ తర్వాత గూడవల్లి రామబ్రహ్మం నడిపిన 'ప్రజామిత్ర' పత్రికలో 1936 సంక్రాంతి సంచిక నుంచి ధారావాహికంగా ప్రచురింపబడిన ధర్మారావు వ్యాసాలే 'కొత్తపాళి' సంపుటి. అప్పటికి ధర్మారావు వయసు నలభైకు మించలేదు. ఆయన్ను వ్యావహారిక భాషా వైతాళికుడిగా మనం కొనియాడుతాం. ఘనమైన పత్రికా సంపాదకుడిగా గౌరవిస్తాం, తెలుగు సినిమాలకు చక్కని భాషను, స్క్రీన్ ప్లే విధానాన్ని ఇచ్చిన దార్శనికుడిగా కీర్తిస్తాం. అయితే తెలుగు సాహిత్య విమర్శకుడిగానూ ఆయన పేరు గట్టిగా చెప్పాల్సిన అవసరం ఉంది. ఇటీవల మళ్ళీ వారి రచనలు 'ఇనుప కచ్చడాలు', 'దేవాల యాలపై బూతు బొమ్మలు', 'సాహిత్య మొర్మరాలు', 'పాత పాళీ', 'కొత్తపాళీ' పుస్తకాలను జాగ్రత్తగా చదివాను. సాహిత్య విమర్శను కూడా బొరుగులు తిన్నంత సులువుగా అందివ్వగలిగిన ప్రతిభాశాలి తాపీ. 'కొత్తపాళీ' గురించి చాలామంది రాశారు, శ్లాఘించారు, తాపీవారికి పర్యాయపదంగా వాడారు. అయినా ఇప్పటికీ తెలుగు పాఠకులు 'కొత్తపాళీ'ని కొత్తగా, సమగ్రంగా, సవ్యంగా చూడాల్సి ఉందనే అనిపిస్తోంది. నిజానికి తాపీధర్మారావు 'కొత్తపాళీ' ద్వారా సాహిత్యరచనకు ఒక సిలబస్ రూపొందించారు. ఏది సాహిత్యం? ఎవరి కోసం ఆ సాహిత్యం? దాని ఉద్దేశ్యం ఏమిటి? ఎలా రాయాలి? అలానే ఎందుకు రాయాలి? -- అనే విషయాలపట్ల సమగ్రమైన అవగాహన కలిగిస్తారు. అలాగే కవి లేదా రచయిత నిల్చున్న కాలానికీ, సమయానికీ -- గతాన్నీ, గత సాహిత్యాన్ని ఎలా



చూడాలి? ఏమి స్వీకరించాలి? అలాగే భవిష్యత్తులో బాధ్యత ఏమిటి? అని కూడా చాలా సులువుగా బోధపడేట్టు విశ్లేషిస్తారు. సాహిత్య విమర్శకుడిగా ధర్మారావులో పాండిత్యం, విశ్లేషణ, ఓపిక విశేషంగా ఉన్నాయి. అంతకుమించి వారి విమర్శలో మనం చూడాల్సినవి మరిన్ని ఉన్నాయి:

అ) సాహిత్య విమర్శను రీడబుల్‌గా రాయడమూ, ఆ) హాస్యాన్ని, వ్యంగ్యాన్ని, వెటకారాన్ని పుష్కలంగా వాడటమూ, ఇ) ఎటువంటి ద్వేషం లేకుండా సహనం, సమన్వయంతో కూడిన దృష్టితో సాహిత్య పరిశీలన చేయడమూ, ఈ) హేతుబద్ధంగా ఏది ప్రయోజనకరమో, కాదో అని విశ్లేషించి చూపడమూ, ఉ) తెలుగునూ, తెలుగు సాహిత్యాన్ని నెత్తిన పెట్టుకు అవి మరింత ఉజ్జ్వలంగా ఉండాలనడమూ -- వెరసి నవనవోన్మేషంగా తెలుగు సాహిత్య విమర్శకు కొత్తచూపు ఇవ్వడమూ.

ఈ వ్యాసాలను 1955లో పుస్తకంగా వెలువరిస్తూ ఇలా అన్నారు: "...నాకు సంస్కృతం మీద ద్వేషమని కొందరయ్యలంటూంటారు. కాదు: నాకు కావాలి సంస్కృతం, కొద్దో గొప్పో ఇప్పటికీ చదువుకుంటుంటాను. అది గొప్ప రత్నాల గని. నిజమే. ఇష్టమున్నవాళ్ళు సంస్కృతం చదవవలసిందే, దానిలో ఉన్న విజ్ఞానం తెలుసుకోవలసిందే, ఆ విజ్ఞానాన్ని తెలుగులోనికి తీసుకురావలసిందే. అది కూడదనను. అనవసరంగా ఆ భాషను దిగుమతి చేయకండంటాను. తెలుగుతనం నిలుపమంటాను. అంతే..."

అలాగే కొత్తపాళీ చివరి వ్యాసం చివరలో ఇలా అంటారు: "...సాహిత్యాన్ని పట్టి ఆ జాతి వారి విజ్ఞానము, జీవన విధానము, ఆచారాలు, సంస్కృతి తెలుసుకోవడానికి వీలుండాలి. సాహిత్యంలో జాతి కనబడాలి. జాతికి సాహిత్యం అద్దంలాగుండాలి."

"తెలుగు కవి, తెలుగు రచయిత, తెలుగు ప్రజల జీవితంలో ఉండి వ్రాయాలి... తెలుగు సంస్కృతీ, తెలుగు గడ్డా, యుగయుగాల నుంచి వచ్చిన తెలుగు విజ్ఞానమూ తనకిచ్చిన శక్తీ, అతను తెలుగు ప్రజకి రుణపడి ఉన్నాడు. ఆ రుణం తీర్చాలి; తన ఇష్టం వచ్చినట్టు వినియోగించుకోకూడదు. మళ్ళీ తెలుగువాళ్ళకు తాను కొంత చెల్లించాలి," అని కూడా చెప్పారు తాతాజీ.

ఈ క్లారిటీ చూడండి: "...అందులో సంస్కృతమే ఉండనీయండి, తెలుగే ఉండనియ్యండి, ఇంగ్లీషు, హిందూస్తానీ మరేదయినా ఉండనీయండి. ఏమైనాసరే తెలియడం ప్రధానం..." అంటారు. 1936లో రాసిన మాటలు నేటికీ చాలామందికి ఎంతో అవసరమనిపిస్తుంటుంది -- కొన్ని సమయాలలో వినిపించే వాదనల రొద వింటూంటే!

**వారి 'కొత్తపాళీ' వ్యాసాల నుంచి కొన్ని పదునైన వాక్యాలు, పరిశీలనలు:**

1) తెనుగు చేస్తానని చెప్పి, మరింత సంస్కృతం గుప్పి తెలియకుండా చేయడం అక్రమం, తన పాండిత్యం ప్రదర్శించడానికే వ్రాసుకొనడమే అంటుంది మొల్ల-- నన్నయ గురించి.

2) జాను తెలుగు కోసమూ, ద్విపదల కోసమూ, తెలుగు ప్రజల గాథల కోసమూ చూచేవాళ్ళు కొంతమంది ఉండేవాళ్ళు -- నన్నెచోడుడు, పాలకురికి సోమనాథుడు మొదలైన వాళ్ళు. వీళ్ళ పేర్లే మొన్న మొన్నటిదాకా మనకు తెలియకుండా పోయాయి.

3) కవిసమయాలన్నారు, సాహిత్యసూత్రాలన్నారు, కావ్యమర్యాదలన్నారు, నాటకలక్షణాలన్నారు, వెయ్యిపేర్లు చెప్పారు. పదివేల నియమాలు దింపారు... ఇవన్నీ సంస్కృతం రేవులో నుంచే దిగుమతి.

4) పగలు కలువపువ్వులు వికసించి ఉండటం ఎంతమంది చూచారు కాదు? అవి కలువలు కావంటారా?

5) తెలుగులో తెలుగు సాహిత్యాన్ని చూపాలి. సంస్కృతం పరిచయం వల్ల మరింత అభివృద్ధి పొందడానికి బుద్ధిపుట్టాలి. గాని బానిస బుద్ధి పుట్టిపోకూడదు.

6) కృష్ణరాయ చక్రవర్తినీ, ఆతని ఆముక్తమాల్యదా చూడండి. ఆ ఊహాచాతురీ ఆ ప్రపంచ పర్యావలోకనమూ, ఆ కవిత్వదృష్టీ చూచినవాళ్ళకి అతడు గ్రుడ్డి వ్రాతగాడు కాక, ఒక నూరు కళ్ళున్న వ్రాతగాడిలా కనిపిస్తాడే!

7) పేరుగాంచిన ప్రబంధాలని మనం కొంచెం జాగ్రత్తగా చూడాలి. వాటిని కేవలం పారవేయకూడదు. అలా పారవేసినట్టయితే ఆంధ్రసారస్వత జీవనంలో మూడు, నాలుగు వందల సంవత్సరాలు వ్యర్థమయిపోయినట్టే అవుతుంది. అంత నష్టానికి ఎవరు ఒప్పుకోగలరు?

8) గ్రంథాలలో స్త్రీ పురుష సాంగత్య విషయంలోని సంగతులన్నీ మడికట్టుకుని విడిచిపెడితే బాగుండదు.

9) వేడివేడినెత్తురుతో జీవయాత్ర సాగిస్తూ ఉన్న తెలుగు ప్రజలకి మనసాహిత్యంలో జాగా లేకపోయింది. జావా, సుమత్రా ద్వీపాలకి వెళ్ళి వలసలు ఏర్పాటు చేసే చేవగలిగిన తెలుగు తనానికి జాగా లేకపోయింది. పడవలు కడుతూ, సముద్రాలు దాటిన తెలుగు సాహసానికి జాగా లేకపోయింది. ఇంతెందుకు, బ్రతికి ఉన్న తెలుగుకు జాగా లేకపోయింది.

ఎనభైయ్యేళ్ళ క్రితం రాసిన 'కొత్తపాళీ' సాహిత్య విమర్శలో సహనం, సమన్వయం, హేతుబద్ధత, తార్కికత, తెలుగు మీద మనకుండాల్సిన గురి -- మరీ ముఖ్యంగా హాయిగా, అలవోకగా చదివేలా రాయగలగడం -- వంటి కోణాలలో నేటికీ మనకు అవసరం.

# అమెరికా పర్యటన రద్దు అందుకేనా!

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా ప్రచారం చేసుకున్న తెలంగాణ రైజింగ్ విదేశీ యాత్రలో భాగంగా అమెరికా పర్యటనకు కేంద్ర ప్రభుత్వం అనుమతి నిరాకరించడం చర్చకు దారితీసింది. కేంద్రం రాజకీయ కారణాలతో అనుమతి నిరాకరించలేదని, సీఎం ప్రతిపాదించిన అమెరికా పర్యటన కార్యక్రమం ఆయన పదవికి, పర్యటన ఉద్దేశానికి తగిన విధంగా లేదని విదేశాంగశాఖ స్పష్టం చేయడం రాష్ట్ర ప్రభుత్వ విధానపరమైన అవగాహనా లోపానికి నిదర్శనం. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం మాత్రం కేంద్రం నిర్ణయంలో రాజకీయ కోణం ఉన్నదని ఆరోపిస్తున్నది. ఈ నేపథ్యంలో అసలు లోపం ఎక్కడుంది? కేంద్రంలోనా, రాష్ట్ర ప్రభుత్వ పర్యటన ప్రణాళికలోనా అనేదే ఇప్పుడు ప్రశ్న.

ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి విదేశీ పర్యటన సాధారణ వ్యక్తిగత పర్యటన కాదు. ఆ యన రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతినిధి. అందువల్ల ఎవరిని కలుస్తారు? ఎందుకు కలుస్తారు? ఆ సమావేశాల వల్ల రాష్ట్రానికి, దేశానికి ఏం ప్రయోజనం? ఎంత పెట్టుబడి వచ్చే అవకాశం ఉన్న ది? ఎన్ని ఉద్యోగాలు సృష్టించగలరు? ఏ సాంకేతికత లేదా విద్యా భాగస్వామ్యాలు ఏర్పడుతా యి? గతంలో కుదుర్చుకున్న ఎంవోయూ లో ఎ న్ని అమలయ్యాయి? వంటి అంశాలతో స్పష్టమై న ప్రణాళిక ఉండాలి. ప్రభుత్వ ఖర్చుతో విదేశాలకు వెళ్లి, కొందరు ప్రతినిధులను కలువడం, ఫో టోలు దిగడం, కొన్ని ఒప్పందాలు చేసుకోవడం మాత్రమే పర్యటన విజయానికి ప్రమాణం కాదు. తెలంగాణ రైజింగ్ పేరుతో అమెరికాలో పెట్టుబడులు, పరిశ్రమలు, టెక్ సంస్థలను తెలంగాణకు ఆహ్వానించడమే ప్రధాన లక్ష్యమైతే, గత విదేశీ పర్యటనల ఫలితాలను ప్రభుత్వం ప్రజల ముందుంచాలి. దావోస్ వంటి అంతర్జాతీయ వేదికల్లో భారీ పెట్టుబడుల ప్రకటనలు, ఎంవోయూలు కుదుర్చుకోవడం సాధారణంగా జరుగుతూనే ఉంటుంది. కానీ వాటిలో ఎన్ని వాస్తవ పెట్టుబడులుగా మారాయి? ఎన్ని పరిశ్రమలు క్షేత్రస్థాయిలో ఏర్పడ్డాయి? ఎన్ని ఉద్యోగాలు వచ్చాయి? అనే ప్రశ్నలకు సమాధానాలు ఉండాలి. ఎంవోయూ కుదరడం విజయానికి మొదటి అడుగు మాత్రమే. అది పరిశ్రమగా, పెట్టుబడిగా, ఉద్యోగంగా మారినప్పుడే ప్రభుత్వ పర్యటనకు నిజమైన ఫలితం వచ్చినట్టు భావించాలి. రేవంత్‌రెడ్డి లండన్ పర్యటన కూడా ఇదే కోణంలో పరిశీలించాల్సిన అంశం. ఆక్స్‌ఫర్డ్ వంటి ప్రపంచ ప్రఖ్యాత విద్యాసంస్థలతో తెలంగాణకు విద్య, పరిశోధన భాగస్వామ్యాలు ఏర్పడాలని కోరుకున్నట్టు ప్రభుత్వం




ప్రకటించింది. విదేశీ విశ్వవిద్యాలయాలు రాష్ట్రానికి రావడం, అంతర్జాతీయ స్థాయి విద్యా సంస్థలు ఏర్పాటు కావడం విద్యార్థులకు ఉపయోగకరమని తెలిపింది. అయితే అదే సమయంలో తెలంగాణలోని ప్రభుత్వ విశ్వవిద్యాలయాల పరిస్థితిని కూడా ప్రభుత్వం సమీక్షించాలి. అధ్యాపకుల ఖాళీలు, పరిశోధన నిధులు, ప్రయోగశాలలు, హాస్టళ్లు, మౌలిక వసతులు వంటి సమస్యలపై విద్యార్థులు ఆందోళన చెందుతుంటే, ముందుగా మన విశ్వవిద్యాలయాలను బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉంటుంది. ఉస్మానియా విశ్వవిద్యాలయానికి ప్రకటించిన నిధుల పరిస్థితి ఏమిటి? జిల్లాల్లోని విశ్వవిద్యాలయాలకు అవసరమైన నిధులు ఎందుకు అందడం లేదు? ఉన్నత విద్యా రంగంలో అధ్యాపకుల నియామకాలు, పరిశోధనలకు ప్రభుత్వం ఎంత ప్రాధాన్యం ఇస్తున్నది? అనే ప్రశ్నలకు సమాధానాలు చెప్పకుండా విదేశీ విశ్వవిద్యాలయాలను ఆహ్వానించడం మాత్రమే విద్యా సంస్కరణగా భావించలేం. విదేశీ సంస్థలు రావాలి, అదే సమయంలో తెలంగాణ విద్యాసంస్థలను కూడా ప్రపంచ స్థాయికి తీసుకెళ్లాలి.


ఈ వ్యవహారంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అమెరికా పర్యటన కూడా ప్రస్తావనకు వస్తున్నది. ముఖ్యమంత్రి అమెరికా పర్యటనకు కొన్ని రోజుల ముందు ఉప ముఖ్యమంత్రి దాదాపు రెండు వారాలు అమెరికాలో పర్యటించారు. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడం, పారిశ్రామికవేత్తలను కలువడం ప్రభుత్వ లక్ష్యమైతే, ఆ పర్యటనలోనే తెలంగాణ రైజింగ్ కోసం పెట్టుబడులను ఎందుకు సమీకరించలేదనే ప్రశ్న తలెత్తుతున్నది. ఇద్దరు ముఖ్య నాయకుల పర్యటనల మధ్య సమన్వయం ఎందుకు లేదు? ఎవరి బాధ్యత ఏమిటి? ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి.

దీనిని వ్యక్తిగత ప్రతిష్ఠ సమస్యగా కాకుండా పరిపాలనా సమన్వయ సమస్యగా చూడాలి. రేవంత్‌రెడ్డి విదేశీ పర్యటనల విషయంలో ప్రచారానికి, ఫలితానికి మధ్య తేడా ఉన్నది. పర్యటనకు ముందు భారీ పెట్టుబడుల ప్రకటనలు రావడం కంటే, పర్యటన తర్వాత వాటి అమలుపై ప్రజలకు నివేదిక ఇవ్వడం ముఖ్యం. సంస్థ పేరు, పెట్టుబడి మొత్తం, స్థాపించే ప్రదేశం, అమలు దశ, ఉద్యోగాల సంఖ్య వంటి వివరాలను ప్రభుత్వం ప్రజలకు అందించాలి. అప్పుడే తెలంగాణ రైజింగ్ ఎంతవరకు వాస్తవమో తెలుస్తుంది. రాష్ట్ర కాంగ్రెస్‌లోని అంతర్గత అసంతృప్తి నెలకొన్నది. మంత్రులు-ఎమ్మెల్యేల మధ్య మాట ల యుద్ధం ముదురుతున్నది. ప్రభుత్వ సమన్వయంపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. ప్రభుత్వం లో సమన్వయం, సహకారం బలహీనంగా ఉన్నదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి విదేశీ పర్యటన వ్యవహారం ఆ విమర్శలకు మరింత బలం చేకూర్చింది. మొత్తానికి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి నిరాకరించడం కేవలం రాజకీయ వివాదం కాదు. పాలనా ప్రణాళిక, పారదర్శకత, పెట్టుబడుల ఫలితాలు, కేంద్ర-రాష్ట్ర సంబంధాలు అనే నాలుగు కోణాల్లో చూడాల్సిన అంశం. రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన పర్యటన ప్రణాళికలోనే లోపాలున్నాయా? అనే ప్రశ్నకు పూర్తి సమాధానం, రాష్ట్ర ప్రభుత్వమే వెల్లడించాలి. మరోవైపు కేంద్ర ప్రభుత్వ వర్గాల విశ్వసనీయ సమాచారం జాతీయ మీడియా పలు కథనాలు ఇస్తున్నది. రేవంత్ పర్యటన షెడ్యూల్‌లో న్యూయార్క్ మేయర్ జోరాన్ మమ్దానీతో భేటీ ఉన్నట్టు తెలుస్తున్నది. ఆయన గతంలో పీఎం మోదీకి వ్యతిరేకంగా వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలోనే రేవంత్‌రెడ్డి పర్యటనకు కేంద్రం అనుమతి నిరాకరించినట్టు కథనాలు వస్తున్నాయి. అయితే, విదేశీ పర్యటనల అసలు విలువ విమాన ప్రయాణాల్లోనూ, భారీ ప్రచారంలోనూ ఉండదు. పెట్టుబడులు పరిశ్రమలుగా మారడం, పరిశ్రమలు ఉద్యోగాలు సృష్టించడం, విద్యా ఒప్పందాలు విద్యార్థులకు ప్రయోజనం కలిగించడం, సాంకేతిక భాగస్వామ్యాలు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలి. మంత్రులు-ఎమ్మెల్యేల మధ్య మాటల యుద్ధం ముదురుతున్నది. ప్రభుత్వ సమన్వయంపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. ప్రభుత్వంలో సమన్వయం, సహకారం బలహీనంగా ఉన్నదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి విదేశీ పర్యటన వ్యవహారం ఆ విమర్శలకు మరింత బలం చేకూర్చింది.

# ‘ఇరుముడి’ బాక్సాఫీస్ ప్రభంజనం.. 2026లో అత్యధిక ఫుట్‌ఫాల్స్ సాధించిన తెలుగు సినిమా!




మాస్ మహారాజా రవితేజ నటించిన ‘ఇరుముడి’ బాక్సాఫీస్ వద్ద తన జోరును ఏమాత్రం తగ్గించడం లేదు. విడుదలైన తొలి రోజు నుంచే ప్రేక్షకుల నుంచి భారీ స్పందన అందుకుంటున్న ఈ ఎమోషనల్ యాక్షన్ డ్రామా.. వరుసగా రికార్డులు బద్దలు కొడుతూ దూసుకుపోతోంది. ఇప్పటికే తొలి వీకెండ్‌లోనే రూ.80 కోట్ల గ్రాస్ మార్క్‌ను అత్యంత వేగంగా అందుకున్న ప్రాంతీయ చిత్రాల్లో ఒకటిగా నిలిచిన ఈ సినిమా.. తాజాగా మరో అరుదైన ఘనతను తన ఖాతాలో వేసుకుంది. ‘ఇరుముడి’ 2026లో విడుదలైన తెలుగు సినిమాల్లో తొలి ఆదివారం అత్యధిక మంది ప్రేక్షకులు థియేటర్లకు వచ్చిన చిత్రంగా నిలిచింది. ఫుట్‌ఫాల్స్ పరంగా ఈ సినిమా సరికొత్త రికార్డు నమోదు చేయడం ఇప్పుడు టాలీవుడ్ ట్రేడ్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ముఖ్యంగా ఈ ఘనతను టికెట్ ధరల పెంపు లేకుండానే, అలానే హాలీడేస్ కూడా లేని సమయంలో ఈ ఘనత సాధించడం విశేషం. సాధారణ టికెట్ ధరలతోనే ప్రేక్షకులు భారీ సంఖ్యలో థియేటర్లకు రావడం ‘ఇరుముడి’పై ఉన్న క్రేజ్‌కు నిదర్శనంగా నిలుస్తోంది. సినిమాకు వచ్చిన పాజిటివ్ టాక్, మౌత్ పబ్లిసిటీ ‘ఇరుముడి’కు ప్రధాన బలంగా మారింది. సినిమా చూసిన ప్రేక్షకులు తమ కుటుంబ సభ్యులు, స్నేహితులకు సిఫార్సు చేయడంతో థియేటర్లకు వచ్చే వారి సంఖ్య మరింత పెరిగినట్లు తెలుస్తోంది. మాస్ ఎలిమెంట్స్‌తో పాటు ఎమోషనల్ సన్నివేశాలు కూడా ప్రేక్షకులను ఆకట్టుకోవడంతో ఫ్యామిలీ ఆడియన్స్ నుంచి మంచి స్పందన లభిస్తోంది. దీంతో కేవలం ఓపెనింగ్ వీకెండ్‌కే పరిమితం కాకుండా.. లాంగ్ రన్‌లోనూ సినిమా భారీ వసూళ్లు సాధించే అవకాశాలు కనిపిస్తున్నాయి. వరుస రికార్డులతో దూసుకుపోతున్న ‘ఇరుముడి’.. రవితేజ కెరీర్‌లో అత్యంత విజయవంతమైన చిత్రాల్లో ఒకటిగా నిలిచే దిశగా పయనిస్తోంది. ఇప్పటికే ఓపెనింగ్ వీకెండ్‌లో భారీ వసూళ్లు సాధించిన ఈ సినిమా.. సోమవారం నుంచి కూడా బాక్సాఫీస్ వద్ద అదే జోరును కొనసాగిస్తుందా? అనేది ఆసక్తికరంగా మారింది. ప్రేక్షకుల సపోర్ట్ ఇలాగే కొనసాగితే రాబోయే రోజుల్లో ఈ సినిమా మరిన్ని బాక్సాఫీస్ మైలురాళ్లను అందుకోవడం ఖాయమని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. ‘ఇరుముడి’ చిత్రానికి శివ నిర్వాణ దర్శకత్వం వహించారు. ఎమోషన్, యాక్షన్ అంశాలను సమతూకంగా మేళవిస్తూ ఆయన తెరకెక్కించిన తీరు ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. రవితేజతో పాటు సినిమాలో సాయి కుమార్, ప్రియా భవానీ శంకర్, బేబీ నక్షత్ర కీలక పాత్రలు పోషించారు.మొదటి వీకెండ్‌లోనే రూ.80 కోట్లకు పైగా గ్రాస్ సాధించడం, ఇప్పుడు 2026లో అత్యధిక తొలి ఆదివారం ఫుట్‌ఫాల్స్ నమోదు చేసిన తెలుగు చిత్రంగా నిలవడం ద్వారా ‘ఇరుముడి’ బాక్సాఫీస్ రన్ ఏ స్థాయిలో ఉందో అర్థమవుతోంది.




# సర్దార్ 2 ఫస్ట్ సింగిల్ ఆన్ ది వే.. ఆసక్తి రేకెత్తిస్తోన్న కార్తీ లుక్

కోలీవుడ్ నటుడు కార్తీ టైటిల్ రోల్‌లో నటించిన చిత్రం సర్దార్. పీఎస్ మిత్రన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రానికి సీక్వెల్ సర్దార్ 2 వస్తుందని తెలిసిందే. మిషన్ కంబోడియా నేపథ్యంలో సాగే సర్దార్ 2 లో తంగలాన్ ఫేం మాళవిక మోహనన్, అమిగోస్ ఫేం ఆషికా రంగనాథ్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. సెన్సేషనల్ మ్యూజిక్ డైరెక్టర్ సామ్ సి.ఎస్ ఈ చిత్రానికి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. తాజాగా ఈ చిత్రం నుంచి మ్యూజికల్ ప్రమోషనల్ అప్‌డేట్ వచ్చింది. సర్దార్ 2 మీుఎఱశ్రీఎవవతీు ఫస్ట్ సింగిల్‌ను రేపు లాంచ్ చేయనున్నట్టు తెలియజేస్తూ ఫస్ట్ లుక్ విడుదల చేశారు. పోస్టర్‌లో కార్తీ మురుగన్ శూలాన్ని చేతపట్టుకొని ఉండగా.. మరోవైపు నెమళ్లను చూడొచ్చు. తాజా లుక్ సాంగ్ ఎలా ఉండబోతుందని క్యూరియాసిటీ పెంచేస్తుంది. ప్రిన్స్ పిక్చర్స్ పతాకంపై ఎస్. లక్ష్మణ్ కుమార్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ మూవీని పాన్-ఇండియా స్థాయిలో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా రిలీజ్ చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. సర్దార్ 2ను కథానుగుణంగా కజకిస్తాన్, అజర్‌బైజాన్, జార్జియాలో చిత్రీకరించేలా ప్లాన్ చేసిందట పీఎస్ మిత్రన్ టీం.



# ది ప్యారడైజ్ ప్రమోషన్స్ టైం.. గెట్ రెడీ అంటోన్న నాని టీం..!

టాలీవుడ్ స్టార్ యాక్టర్ నాని అభిమానులతోపాటు మూవీ లవర్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ప్రాజెక్ట్ ది ప్యారడైజ్ (౧ఎజు ౹ాూ=ాణ×ాజు). దసరా ఫేం శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో మోహన్ బాబు, తనికెళ్లభరణి కీలక పాత్రలు పోషిస్తున్నారు. మేకర్స్ ఇప్పటికే లాంచ్ చేసిన నాని, మోహన్ బాబు పోస్టర్లు, గ్లింప్స్ తోపాటు టీజర్ సినిమాపై హైప్ పెంచేస్తున్నాయి. ది ప్యారడైజ్‌పై ఇప్పటికే రెండు రిలీజ్ డేట్స్‌లో మార్పులు చేశారని తెలిసిందే. ఫైనల్‌గా సెప్టెంబర్ 24న 2026 గ్రాండ్‌గా విడుదల కానుంది. పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న ఈ సినిమా విడుదలకు ఇంకో నెల మాత్రమే ఉంది. ఈ నేపథ్యంలో నాని టీం ఇక ప్రమోషనల్ ప్లాన్‌తో బిజీగా మారబోతుందన్న వార్త మూవీ లవర్స్‌ను ఖుషీ చేస్తోంది. కీర్తి సురేశ్‌పై వచ్చే స్పెషల్ సాంగ్ త్వరలో విడుదల చేయనున్నారు. ఈ సాంగ్ లాంచ్‌తో ప్రమోషనల్ ప్లాన్ మొదలు కానుందని ఇన్‌సైడ్ టాక్. తెలుగుతోపాటు ప్రధాన భారతీయ భాషల్లో విడుదల కానున్నఈ మూవీలో నాని నయా అవతార్ ప్రేక్షకులకు గూస్ బంప్స్ తెప్పించడం ఖాయమని రషెష్ క్లారిటీ ఇచ్చేస్తున్నాయి. మొత్తానికి త్వరలోనే నాని టీం ప్రమోషన్స్ షురూ కాబోతున్నాయన్న వార్త మూవీ లవర్స్‌ను ఎక్జయిటింగ్‌కు గురి చేస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ జాగా మనదే.. అంటూ గూస్‌బంప్స్ తెప్పించే డైలాగ్‌తో షురూ అయిన ది ప్యారడైజ్ టీజర్లో మే ప్యారే ప్యారడైజ్ వాసియో అంటూ మోహన్ బాబు స్టైలిష్ ఎంట్రీ ఇవ్వగా.. సర్కార్ ఉన్నది ఈ దొరల కోసమా..? జనం కోసమా..? అంటూ సాగే సంభాషణలు.. మరోవైపు చీ అని చీదరించుకునే నలుపురంగే మన జెండా.. కాకే దాని మీద గుర్తు అంటూ..నాని ఓ జాతికి నాయకత్వం వహించే నాయకుడిగా అదిరిపోయే యాక్టింగ్‌తో బాక్సాఫీస్ రికార్డులు బద్దలు కొట్టడం ఖాయమని టీజర్ చెప్పకనే చెబుతోంది. ది ప్యారడైజ్‌లో నేషనల్ అవార్డ్ విన్నింగ్ నటి సోనాలి కులకర్ణి కీ రోల్‌లో నటిస్తుండగా.. కిల్ ఫేం రాఘవ్ జుయల్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ చిత్రాన్ని ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌లో దసరా ఫేం సుధాకర్ చెరుకూరి తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీకి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

# భూలోకంలో బాయ్స్ వదులుతారా?.. ఫుల్ ఫన్‌గా ట్రైలర్

అల్లరి నరేష్ హీరోగా వస్తోన్న తాజా చిత్రం ‘రంభ ఊర్వశి మేనక’. కామెడీ గోస్ కాస్మిక్ అన్నది ట్యాగ్‌లైన్ ఈ సినిమాకు చంద్రమోహన్ చింతాడ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీని అన్నపూర్ణ స్టూడియోస్-- హాస్య మూవీస్ బ్యానర్స్‌పై రాజేష్ దండా, నిమ్మకాయల ప్రసాద్ నిర్మిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన ఫస్ట్ లుక్ పోస్టర్స్, టీజర్ అభిమానులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. తాజాగా ఈ మూవీ ట్రైలర్ రిలీజ్ చేశారు మేకర్స్. ఈ ట్రైలర్ చూస్తుంటే ఫుల్ కామెడీని తలపిస్తోంది. ఇంద్రలోకం నుంచి భూలోకానికి వచ్చిన రంభ, ఊర్వశి, మేనక ఎలాంటి ఇబ్బందులు పడ్డారనే కాన్సెప్ట్‌తో ఈ మూవీని తెరకెక్కించినట్లు ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది. కాగా.. ఈ చిత్రానికి చైతన్ భరద్వాజ్ సంగీతమందిస్తున్నారు. ఈ మూవీలో నరేష్ వీకే, వెన్నెల కిషోర్, శ్రీనివాస్ రెడ్డి, మురళీధర్ గౌడ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రం సెప్టెంబరు 4న గ్రాండ్ రిలీజ్ కానుంది.



Edited Printed Published & Owned by Embeti Kameswari. And Printed at VSR Publishers and Printers, #1-176, Vakadu Village and Post, Vakadu Mandal, Tirupati District, Andhra pradesh.
Published at VSR Publications, 1-176, Vakadu Village and Post, Vakadu Mandal, Tirupati District, Andhra pradesh. EDITOR Embeti Kameswari, PRGI. NO. APTEL/26/A2367